# సంపాదకీయం

## పర్యావరణ స్వచ్ఛత ధార్మిక కర్తవ్యం

నింగిలో కాంతి పుంజాలు, ఆకాశాన్ని బద్దలు కొట్టే శబ్దరావాలు... దీపావళి నడి రేయి.. అయినా ఎడతెగని టపాసుల మోతలు... నిద్ర పట్టడం లేదు, విసుగు కమ్మేస్తోంది. సమీపంలో ఉన్న ఒక పోలీస్ స్టేషన్‌కు ఫోన్ చేశాను. 'అర్ధరాత్రి దాటిపోయింది. టపాకాయలు ఇంకా పేలుతూనే ఉన్నాయి. సుప్రీం కోర్టు నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చర్య తీసుకుంటారా?' ఆవలివైపు నుంచి అలసట ధ్వనిస్తున్న గొంతు వినిపించింది: 'మా ప్రయత్నం మేము చేస్తున్నాం, అయితే ప్రజలు మా మాట వినడం లేదు'. ఆ రాత్రి డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ పట్ల జాలి కలిగింది. పౌరులు లెక్క చేయనప్పుడు, రాత్రి పది తరువాత టపాసులు కాల్చకూడదన్న కోర్టు ఆదేశాన్ని వారు ఎలా అమలుపరచగలరు? మరుసటి ఉదయం యథావిధిగా, చెంతనే ఉన్న ఒక ఉద్యానవనంలో వ్యాహ్యాళికి వెళ్లాను. చల్లనిగాలి, కాదు, విషతుల్య వాయువును శ్వాసిస్తూ నడుస్తున్నాను. శరదృతువు ఉదయం సూర్యకాంతి స్థానంలో దట్టమైన, నల్లని పొగమంచు! క్రితం రాత్రి కొంత మంది ఆనందోత్సాహాల అనివార్య పర్యవసానమది, ఎంతో మంది ఇతరులకు భరింపరాని యాతన, సందేహం లేదు. భారతదేశ రాజధాని, ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరాలలో ఒకటిగా ఉన్నది! ఇందుకు జవాబుదారీ ఎవరు? అక్టోబర్ నుంచి జనవరి మధ్యనాళ్ల దాకా న్యూఢిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయి దాటడం కద్దు. అందునా దీపావళి పండుగ రోజుల్లో గాలి నాణ్యత మరింత అధ్వానమైపోతోంది. శ్వాసకోశ వ్యాధులు మరింత తీవ్రమవుతాయి. ఆ రోగాలు లేనివారు సైతం విషపూరిత గాలిని పీల్చి అనారోగ్యం కోరల్లో చిక్కుకోవడం పరిపాటి. దీపావళి పండుగ సందర్భంలో టపాసులపై నిషేధాన్ని ఎత్తివేయాలని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఎందుకు నిర్ణయం తీసుకున్నది? 'విరుద్ధ ఆసక్తుల' మధ్య సమతుల్యతకు గౌరవనీయ న్యాయమూర్తులు చిత్తశుద్ధితో ప్రయత్నించారా? లేక బాణసంచాపై ఆంక్షలు 'హిందూ మనోభావాల'ను వ్యతిరేకించడమేనని వాదిస్తున్న వారిని అనునయించేందుకే సర్వోన్నత న్యాయస్థానం ఆ నిర్ణయం తీసుకున్నదా? తనపై గర్హనీయమైన బూటుదాడికి కారణమైన (విష్ణువు ప్రతిమపై) స్వీయ వ్యాఖ్యలకు సీజేఐ ఇప్పటికే హిందుత్వవాదుల నుంచి తీవ్ర విమర్శల నెదుర్కొంటున్నారు. తన శత్రువులతో శాంతి పడేందుకే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారా? 'గ్రీన్ క్రాకర్స్' (ఈ పదం ఒక విరోధాభాసాలంకారం)ను ఆమోదించడం సమర్థనీయమేనా? దీపావళి వేడుకలు, పర్యావరణ పరిరక్షణకు అదొక మధ్యేదారి అని భావించారా? న్యాయమూర్తుల ఉద్దేశం ఏమైనప్పటికీ మరింత బాణసంచాకు అనుమతినివ్వడం టపాసులను మరింత నిర్భయంగా కాల్చేందుకే పౌరులను పురిగొల్పింది. టపాకాయల తయారీదారులకు అనుకూలంగా వ్యవహరిస్తున్న ఢిల్లీ ప్రభుత్వం తాము నిర్దేశించిన నిబంధనలను అమలు పరచగలదని సర్వోన్నత న్యాయమూర్తులు ఆశించారా? ఢిల్లీ ప్రభుత్వం తన పక్షపాత వైఖరిని నిస్సిగ్గుగా బయటపెట్టుకున్నది. 27 ఏళ్ల 'వనవాసం' అనంతరం బీజేపీ ఈ ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీ కేంద్ర పాలిత ప్రాంతంలో అధికారంలోకి వచ్చింది. టపాకాయల ఆనందోత్సాహాలను ఢిల్లీ వాసులకు మళ్లీ ఇస్తామనేది బీజేపీ ఇచ్చిన హామీలలో ఒకటి. మురుగునీటి పారుదల సదుపాయాలను మెరుగుపరచడం, రోడ్లపై కొండలుగా పేరుకు పోతున్న చెత్తా చెదారాన్ని తొలగించడం మొదలైన తక్షణ కర్తవ్యాలను నిర్వహించడానికి బదులు 'దీపావళి' టపాసుల వేడుక సంప్రదాయాన్ని పునరుద్ధరించేందుకు అధికారంలో ఉన్నవారు దృఢంగా నిర్ణయించుకున్నారు. దీపావళి పండుగ రోజుల్లో టపాసులు పేల్చడం 'ఒక సాంస్కృతిక వేడుక' అని ముఖ్యమంత్రి రేఖా గుప్తా అభివర్ణించారు. మంచిదే. అయితే ప్రజల ఆరోగ్యానికి వాటిల్లే హాని విషయమేమిటి? బాణసంచాను నిషేధించడం ద్వారా ఆప్ ప్రభుత్వం హిందువులకు వ్యతిరేకంగా వ్యవహరించిందని బీజేపీ పదే పదే ఆరోపించింది. ఇదొక ప్రమాదకరమైన వాదన. అత్యంత ప్రధానమైన ప్రజారోగ్యం అంశాన్ని మతంతో ముడిపెట్టేందుకు ఉద్దేశించిన వాదన అది. మొరటు మెజారిటేరియన్ రాజకీయాలకు అదొక తార్కాణం. ఇటువంటి అహేతుక జనాకర్షక కథనాల కారణంగా ప్రతిపక్షాలు ఆత్మరక్షణలో పడిపోయాయి. నిర్మల పర్యావరణం కంటే మతపరమైన బుజ్జగింపే ఎక్కువ ఓట్లు తీసుకువస్తుంది మరి. బాణాసంచా కాల్చడమనేది దీపావళి వేడుకల్లో అంతర్భాగమని చెప్పేందుకు చారిత్రక సాక్ష్యాధారాలు లేవు. మన పెద్దలు, పూర్వీకులు దీపావళిని వెలుగుల పండుగగా చూశారేగానీ చెవులు చిల్లులు పడే శబ్దహేలగా ఎవరూ పరిగణించలేదు. దీపకాంతుల దృశ్యం భవిష్యత్తుకు భరోసానిచ్చే ఆశాజ్యోతిగా భావించడం పరిపాటి. బాణసంచా తయారీ ఇటీవలి కాలంలోనే వందల కోట్ల వ్యాపారమై పోయింది. వినియోగదారు మతతత్వం ఆ వ్యాపారానికి తోడయింది. దీంతో మతపరమైన ప్రతి సందర్భమూ ఒక మహావేడుకగా పరిణమించింది. వ్యాపారానికి అతీతమైనది ఏదీ లేకుండా పోయింది. సరే, ఓటు బ్యాంకు రాజకీయాలు మతపరమైన భావోద్వేగాలను సంతృప్తి పరచడానికి ప్రాధాన్యమివ్వసాగాయి. బక్రీద్ పండుగనాడు మేకలను వధించేందుకు ముస్లింలకు అనుమతినిస్తున్నప్పుడు, దీపావళి రోజుల్లో హిందువులకు తమ ఇష్టానుసారం బాణసంచాను కాల్చేందుకు అనుమతి ఎందుకు ఇవ్వకూడదు? ఇదొక అతార్కిక వాదన. తార్కికతపై భావోద్వేగాలు గెలిచినప్పుడు ఇటువంటి అర్థం పర్థం లేని వాదనలు వస్తాయి. ఇది, మనకు మనమే హాని చేసుకోవడమే. సర్వోన్నతన్యాయస్థానం ఆదేశాలను అమలుపరిచేందుకు ప్రభుత్వం నిజంగా నిబద్ధమైతే ఆ విషయాన్ని పోలీసులకు స్పష్టంగా తెలియజేసి ఉండవల్సింది. కోర్టు ఉత్తర్వును కచ్చితంగా అమలుపరచాలని, నిబంధనలను ఉల్లంఘించిన

# మన బుర్రల్లో గుజ్జు సరిగ్గా లేదు.. మనకూ ట్రీట్‌మెంట్ అవసరమే!



నిజంగా నిన్నటి తుని అమ్మాయిని చాలా మంది బ్లేమ్ చేస్తున్న విధానం చూస్తుంటే మన బుర్రలు ఇంత గొప్పగా ఎదిగినప్పుడు ఇలాంటి ఘోరాలు ఎందుకు ఆగుతాయిలే అనిపించింది. అసలు అది హెరాస్మెంట్ అని కూడా తెలీకుండా ట్రాప్ చేస్తే జనాలేమో ఆ అమ్మాయిని తప్పుపడుతున్నారు. ఆడవాళ్లు కూడా ఇలా మాట్లాడడం చాలా దారుణంగా అనిపించింది. ఆమె మైనర్, తనకు ఏం జరుగుతుందో తెలియని వయసు.. అది బరితెగించినట్టు ఎలా అవుతుంది? పిల్లలపై ఏం జరుగుతుందో గ్రహించేంత ఎడ్యుకేషన్ లేదని కదా మనం అర్థం చేసుకోవాలి. తెలిసి లేదా తెలియకుండా తనపై జరిగిన ఎక్స్‌ప్లాయిటేషన్‌కు ఆ అమ్మాయి విక్టిమ్. తన జీవితంలో ఇలా జరిగింది అంటే బాధితురాలిని కాదు బ్లేమ్ చేయాల్సింది. మీ బుర్రలను..

### అంగ్రేజోం కే జమానే కే జైలర్ అస్రాని

### సెక్స్ ఎడ్యుకేషన్ లేమితో తంటాలు..

నిందితుడు చచ్చి బతికిపోయాడు కానీ వాడు ఒక అమాయిక అమ్మాయిని ట్రాప్ చేసి, తనకు అనుకూలంగా మలచుకుని, ఇదేమి తప్పు కాదు అన్నట్టుగా మలుచుకున్నాడు. అదే ముందుగానే పిల్లలకు సెక్స్ ఎడ్యుకేషన్ ఉండుంటే, వీడి లాంటి వాళ్లకు ఈ అవకాశం తగ్గేది కదా.. ముందే పిల్లల బుర్రలో సెక్స్ ఎడ్యుకేషన్ ఉంటే, ఇలాంటి ఘటనల పట్ల వాళ్లు అలర్ట్ అవుతారు. అసలు ఇది తప్పు ఇది కరెక్ట్ అని తెలియని వాళ్లకు, ఖాళీ కాగితం లాంటి బుర్ర ఉన్న పిల్లలకు.. దాని మీద ఏది కరెక్ట్ అని రాస్తే అదే వాళ్లు ఫాలో అవుతారని కనీసం మనం అర్థం చేసుకోలేకపోతున్నాం.

### దక్షిణాదిన తొలి దర్శక నిర్మాత ఆర్. నటరాజ ముదలియార్

### మొబైల్ ఇవ్వం అంటే కుదరదు..

పిల్లలకు మొబైల్ ఇవ్వం అంటే కుదిరే పరిస్థితులు కావు ఇవి. అప్‌డేటెడ్ డిజిటల్ చదువుల్లో, మొబైల్, లాప్‌టాప్ వాడకాలు చాలా పెరిగాయి. ముఖ్యంగా కోవిడ్ తర్వాత దాదాపు అన్నిరంగాల్లో లాగే చదువు కూడా డిజిటలైజ్ అయింది. ఏఐ యుగం ఇది. పిల్లలు ఎక్స్‌ప్లోర్ అవ్వడానికి అన్నిరకాలుగా మనం చేయూతను ఇవ్వాలి. అలాగే వాళ్లను కనిపెడుతూ ఉండాలి. ఫ్రెండ్లీ పేరెంటింగ్‌తో పిల్లలకు తల్లిదండ్రులు నిరంతరం ప్రేమగా, మానసికంగా దగ్గరగా, చనువుగా ఉండాలి. ప్రేమతోనే కనిపెట్టుకోవాలి.

### గురువు వెనుతిరుగుడంటే.. వ్యవస్థ పతనానికి సంకేతం!

### కోర్టులకూ, కర్మసిద్ధాంతానికీ తేడా ఉండదు!

మొట్టమొదటగా పెళ్లికి ముందే కాబోయే జీవిత భాగస్వాములకు వైవాహిక జీవితం, హెల్తీ పెయిర్‌పై కౌన్సిలింగ్ అవసరం. ఏ మాత్రం అవగాహన లేకుండానే చాలామంది తల్లులవుతున్నారు. నిందితుల విషయంలో ఒకసారి న్యాయవ్యవస్థ పునరాలోచించాలి. ఎక్కడ లోపం జరుగుతుందని స్టడీ చేయడానికి క్రైమ్ రిపోర్టులు మొదలైనవి చాలా ఉన్నాయి.. కేవలం శిక్షించడమే మా బాధ్యత, టిట్ ఫర్ టాట్, వాడు హర్ట్ చేశాడు కాబట్టి వాడు కూడా హర్ట్ అవ్వాలి అన్నట్టుగా వ్యవహరిస్తే కోర్టులకు, కర్మసిద్ధాంతం మాట్లాడే సామాన్యులకు తేడా ఉండదు.

గందరగోళంగా బీసీ బంద్.. ఈ బంద్‌లో ఎవరు ఎవరిని నిరసించారు?

### మొహం మీదే మాటలు విసరొద్దు..

ఇప్పుడు ఆ అమ్మాయికి కౌన్సిలింగ్ అవసరం, ఆమె మానసిక పరిస్థితి ఎలా ఉంది? ఆ పిల్ల జీవితంలో ఏ రకంగానూ దుష్ప్రచారం చేయకుండా ఆమెను కాపాడుకోవాలి. ఆ పిల్ల పరిస్థితి ఏంటి అని కూడా లేకుండా ఇష్టం వచ్చినట్టు ఊహాగానాలు రాస్తున్నారు.. ఆ అమ్మాయికి ఇప్పుడు సమాజం నుంచి సపోర్ట్ అవసరం. అది చేయకుండా ఇలాగే మొహం మీదే మాటలు విసిరితే మార్పు ఏం వస్తుంది? మన బుర్రల్లో గుజ్జు సరిగ్గా లేదు అని కూడా ఇలాంటి ఘటనలు ఎక్స్‌పోజ్ చేస్తున్నాయి..

# గురువు వెనుతిరుగుడంటే.. వ్యవస్థ పతనానికి సంకేతం!

ఒకప్పుడు విద్య అనేది ఆత్మీయత, విలువలు, గౌరవం అనే త్రివేణి ప్రవంతిలా ప్రవహించింది. ఇప్పుడు అది గణాంకాలు, ఫలితాలు, రికార్డుల గజదొంగల వలలో చిక్కుకుంది. బోధనకు అంకితమై ఉన్న గురువు, క్రమంగా పరిపాలనా బంధనాల బానిసగా మారుతున్నాడు. ఇది వ్యక్తిగత వైఫల్యం కాదు.. విద్యా వ్యవస్థ పతనానికి సంకేతం.

### మన బుర్రల్లో గుజ్జు సరిగ్గా లేదు.. మనకూ ట్రీట్‌మెంట్ అవసరమే!

'గురువు వెనుతిరుగుతుండు' అనే మాట మనకు ఒక హెచ్చరిక. దాన్ని వినగలిగితేనే మన భవిష్యత్తు నిలుస్తుంది. గురువుకు గౌరవం, స్వేచ్ఛ, భద్రత ఇవ్వగలిగితేనే విద్యార్థికి సృజనాత్మకత, జ్ఞానం, ఆనందం వస్తాయి. ఉపాధ్యాయుడికి బోధన వృత్తి పట్ల నిరాశ పెరగడం, విద్యార్థి–గురువు సంబంధం బలహీనపడడం దేశ భవిష్యత్తుకు ప్రమాదం.

అంగ్రేజోం కే జమానే కే జైలర్ అస్రాని

### గణాంకాల బందీగా గురువు

భారతదేశంలో గురువును 'ఆచార్య దేవోభవ' అని పూజిం చిన కాలం ఉంది. కానీ నేటి విద్యా వ్యవస్థలో గురువు ఒక అధి కార యంత్రంలో భాగంగా మారిపోయారు. ప్రైవేట్ పాఠశాలలలో 'ఫలితాలు' అన్న పదం గురువును గణాంకాల బందీగా మార్చింది. ప్రభుత్వ పాఠశాలల్లో 'రికార్డు పనులు' గురువును బోధన నుంచి దూరం చేశాయి. తెలుగు రాష్ట్రాల్లో కూడా ఇది స్పష్టంగా కనిపిస్తుంది. ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడు రోజంతా బోధనలో కంటే డేటా ఎంట్రీ, రిజిస్టర్ రాయడం, వివిధ పథకాల పర్యవేక్షణలో ఎక్కువ సమయం వెచ్చిస్తున్నాడు.

### దక్షిణాదిన తొలి దర్శక నిర్మాత ఆర్. నటరాజ ముదలియార్


### కుదించుకుపోతున్న బోధనా స్వేచ్ఛ

పాఠశాలల్లో బోధనా స్వేచ్ఛ క్రమంగా తగ్గిపోతోంది. ప్రతి పాఠం 'మైక్రో ప్లాన్'లో బంధించబడింది. 'ఇంత సమయానికి ఇంత చదువు' అనే గణాంకం గురువుపై ఒత్తిడిగా మా రింది. ఒక మంచి సైన్స్ టీచర్ తన సృజనాత్మక పద్ధతులను వినియోగించాలంటే కూడా అనుమతి అవసరం అవుతోంది. పరీక్షల కేంద్రీకరణ, సిలబస్ భారం, మార్కుల ఆధారిత ఫలితాలు.. ఇవన్నీ బోధనను యాంత్రికంగా మార్చాయి.

గందరగోళంగా బీసీ బంద్.. ఈ బంద్‌లో ఎవరు ఎవరిని నిరసించారు?

### గురువులు కాదు... రిపోర్టింగ్ యూనిట్స్!

ప్రైవేట్ పాఠశాలలలో గురువులు 'రిపోర్టింగ్ యూనిట్స్ 'గా మారిపోయారు. విద్యార్థుల అభ్యాసం కంటే తల్లిదండ్రుల సంతృప్తి, ఫీజు వసూళ్లు, మార్కుల రేటింగ్‌లు ప్రాధాన్యం పొందుతున్నాయి. ఒక ఉపాధ్యాయుడు ఒకే రోజులో ఐదు నుండి తొమ్మిది పీరియడ్స్ బోధించి, దాని తర్వాత 'పెర్ఫార్మెన్స్ రిపోర్ట్' సిద్ధం చేయాలి, తరువాత ఫోన్‌లో



తల్లిదండ్రులతో మాట్లాడాలి.. దీనికి విరామం లేదు. వారికి చెల్లించబడే వేతనం కూడా కనీస జీవన ప్రమాణాలకు సరిపోకపోవడం పరిస్థితిని మరింత దయనీయంగా చేస్తోంది.

### ఆసక్తి, ఉత్సాహం రెండు పోతున్నాయ్!

గ్రామీణ ప్రాంతాల్లో ఒక పాఠశాలలో ముగ్గురు గురువులు ఉంటే, విద్యార్థులు 150 మంది ఉంటారు. మరోవైపు ఏకోపాధ్యాయ పాఠశాలలు. వీటిలో తరగతుల బోధనతో పాటు మధ్యాహ్న భోజన పథకం, సర్కార్ ఆదేశాలు, వివిధ సర్వేలు, ఎన్నికల పనులు... ఇవన్నీ గురువుల భుజాలపై పడుతున్నాయి. ఇలాంటి పరిస్థితిలో బోధన నాణ్యతను కాపాడటం కష్టం. విద్యార్థులు ఆసక్తి కోల్పోతున్నారు, గురువులు ఉత్సాహం కోల్పోతున్నారు. అధిక పరిపాలనా ఒత్తిడి, తగిన గౌరవం లేకపోవడం, బోధన స్వేచ్ఛ కోల్పోవడం వంటి కారణాల వల్ల ఉపాధ్యాయులు మానసికంగా అలసిపోతున్నారని ఈ మధ్య పరిశోధనలు నొక్కి చెబుతున్నాయి. కొంతమంది ఉపాధ్యాయులు డిప్రెషన్, ఆందోళన, అసహనం వంటి సమస్యలతో బాధపడుతున్నారు. ఇది విద్యార్థుల అభ్యాస వాతావరణాన్ని కూడా ప్రతికూలంగా ప్రభావితం చేస్తోంది.

### పరీక్షకు తయారీగా విద్య

విద్య అంటే మార్కులు సంపాదించడం కాదు. మానవత్వం, విలువలను పెంపొందించటం. కానీ నేటి విధానం ఫలితాలను మాత్రమే కొలుస్తోంది. మనం విద్యను 'జీవితానికి తయారీ'గా చూడకుండా, 'పరీక్షకు తయారీ'గా మార్చేశాం. దీని ఫలితంగా సృజనాత్మకత, స్వతంత్ర ఆలోచన, సమాజం పట్ల బాధ్యత అనే విలువలు తగ్గిపోతున్నాయి. గురువులకు స్వేచ్ఛ ఇవ్వాలి, బోధన పద్ధతులలో స్వతంత్రత ఉండాలి. ప్రతి గురువు తన సృజనాత్మకతను ప్రదర్శించగల వాతావరణం అవసరం. పరిపాలనా పనులు తగ్గించాలి, విద్యా శాఖ గురువులను రికార్డు పనుల బంధనాల నుంచి విముక్తం చేయాలి. ఒక ప్రత్యేక పరిపాలనా విభాగం ఈ పనులను నిర్వర్తించాలి. ఉపాధ్యాయుల మానసిక ఆరోగ్యానికి మద్దతు, సలహా కేంద్రాలు, శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేసి, గురువుల మానసిక శ్రేయస్సును కాపాడాలి. వేతనాలు, గౌరవం పెంచాలి, 'గురువు అంటే గౌరవం' అన్న భావనను తిరిగి తెచ్చుకోవాలి. సరైన వేతనం, స్థిర ఉద్యోగ భద్రత అవసరం. విద్యార్థి, గురువు సంబంధం పునరుద్ధరణ జరగాలి. సాంకేతికత మధ్యలో మానవ సంబంధం కనుమరుగవుతోంది. ఈ అనుబంధాన్ని తిరిగి బలపరచాలి.

### గురువు వెళ్తున్నారు అంటే..

గురువు వెళ్తున్నారు అంటే అది కేవలం ఉద్యోగం వదిలి పెట్టడం కాదు.. ఒక విలువ వదిలి పెడుతున్నట్లు అర్థం. బోధన వృత్తి పట్ల నిరాశ పెరగడం, విద్యార్థి%–%గురువు సంబం ధం బలహీనపడడం దేశ భవిష్యత్తుకు ప్రమాదం. అందుకే ఇప్పుడు అత్యవసరమైన పని.. విద్యను తిరిగి మానవతా విలువల దిశగా తిప్పడం. గురువుకు గౌరవం, స్వేచ్ఛ, భద్రత ఇవ్వగలిగితేనే విద్యార్థికి సృజనాత్మకత, జ్ఞానం, ఆనందం వస్తాయి. గురువు నిలబడితేనే దేశం ఎదుగుతుంది. 'గురువు వెనుతిరుగుతుండు' అనేది ఒక హెచ్చరిక. దాన్ని వినగలిగితేనే మన విద్యా వ్యవస్థ నిలబడగలదు.

# గందరగోళంగా బీసీ బంద్.. ఈ బంద్‌లో ఎవరు ఎవరిని నిరసించారు?

యుద్ధం అంటే శత్రువు ఉండాలి.. కానీ ఇక్కడ ఎవరికి ఎవరు శత్రువో తెలీదు.. అందరూ ఒకే యుద్ధ శిబిరంలో ఉన్నారు.. వలస పాలన నుంచి విముక్తి కావాలంటూ స్వాతంత్ర్య పోరాటం.. నిజాం నవాబును గద్దె దించాలంటూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం.. ప్రత్యేక తెలంగాణ కావాలంటూ తెలంగాణ ఉద్యమం.. ఇలా ప్రతి ఉద్యమానికి ఓ శత్రువు, గమ్యం ఉన్నాయి. కానీ గత శనివారం నాటి బీసీ బంద్‌లో శత్రువు ఎవరో తెలియకుండానే బంద్ రూపంలో పోరాటం చేశారు..

### మన బుర్రల్లో గుజ్జు సరిగ్గా లేదు.. మనకూ ట్రీట్‌మెంట్ అవసరమే!

బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ బద్ధత, రాష్ట్రంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలు డిమాండ్‌తో బీసీ జేఏసీ పిలుపునిచ్చిన బంద్‌లో బీసీ రిజర్వేషన్ల అనుమతి కోరేవారు శిబిరంలో ఉన్నారు.. విచిత్రంగా అనుమతి ఇవ్వాల్సిన వారూ అదే శిబిరంలో ఉన్నారు.. ఆ బంద్‌ను చూస్తే రాజుగారి దేవతా వస్త్రాలు కథ కచ్చితంగా గుర్తుకు వస్తుంది.. దేశ చరిత్రలో కనివిని ఎరుగని బంద్ ఇదే అంటే అతిశయోక్తి కాదేమో..? అని పలువురు రాజకీయ పరిశీలకులు, మేధావుల అభిప్రాయం..

అంగ్రేజోం కే జమానే కే జైలర్ అస్రాని

ఎవరిపై నిరసన తెలియజేస్తున్నారు..?

బీసీలకు స్థానిక ఎన్నికల్లో 42% రిజర్వేషన్ కల్పించాలనే డిమాండుతో అఖిల పక్షాల ఆధ్వర్యంలో గత శనివారం రాష్ట్ర బంద్ నిర్వహించాలంటూ అన్ని రాజకీయ పార్టీల వారు తమ నాయకులు, కార్యకర్తలకు పిలుపులిచ్చారు. ఇంతవరకూ బాగానే ఉంది. రిజర్వేషన్లు కల్పించేందుకు రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో సవరణ చేయాల్సింది కేంద్ర ప్రభుత్వం. ఆశ్చర్యకరంగా ఆ పార్టీ వారూ ఈ బంద్‌లో పాల్గొన్నారు. 9వ షెడ్యూల్‌లో సవరణ సాధించిన తమిళనాడు ప్రభుత్వం ఇవాళ ఆ రాష్ట్రంలో 69% రిజర్వేషన్లు పొందుతోంది. తమిళనాడు తరహాలో పోరాటం చేయాల్సిన అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఇక్కడ శనివారం నాటి బంద్‌లో పాల్గొంది.. దీంతో ఎవరిపై ఎవరు నిరసన వ్యక్తం చేస్తున్నారో అర్థం కాక సామాన్యులు జుట్టు పీక్కున్నారు. చట్ట సభల్లో పోరాడాల్సిన గెలిచిన నాయకులు నడి వీధికి ఎందుకు ఎక్కారో అర్థం కాకుండా ఉందని పలువురు ఆక్షేపిస్తున్నారు. ఇదిలా ఉంటే అఖిల పక్షాన్ని కేంద్ర ప్రభుత్వం ఎదుటకు తీసుకెళ్లకుండా ఒంటరి ప్రయాణం ఎందుకు చేశారని బీఆర్ఎస్ పార్టీ వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### దక్షిణాదిన తొలి దర్శక నిర్మాత ఆర్. నటరాజ ముదలియార్

### ముఖ్య నాయకులు కనిపించకుండానే..

ఇక తానా తందానా అనే చిన్నా చితకా పార్టీలు తమ గత కాలపు ఉద్యమ ప్రస్థానాలను విస్మరించి గాలివాటు నిర్ణయాలతో ప్రజలను గందరగోళానికి నెట్టేశాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఏదేమైనా రాష్ట్రంలో స్వల్ప ఉద్రిక్తతలు మినహా ఏ హింసాయుత ఘటన జరగకుండా బంద్ విజయవంతంగా జరిగింది. అయితే, ఆశ్చర్యకరంగా ప్రధాన మీడియా, సోషల్ మీడియాలో రిజర్వేషన్లపై సవాళ్లు విసురుకున్న రాజకీయ పార్టీల కొందరు ముఖ్య నాయకులు, ఆయా ప్రాంతాల మంత్రులు, ఎమ్మెల్యేలు బంద్‌లో కనిపించలేదు. కొన్ని పార్టీల నాయకులు ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మరి ఆ ప్రాంత బీసీలంతా గొంగట్లో కూర్చుని ఏదో ఏరుకున్నట్లా? అనేది ప్రధాన ప్రశ్న.

గురువు వెనుతిరుగుడంటే.. వ్యవస్థ పతనానికి సంకేతం!

నష్టపోయింది సామాన్యులే..

శనివారం బంద్ దృష్ట్యా ఏ ఆర్టీసీ డిపో నుంచి బస్సులు బయటకు రాలేదు. ఎక్కడ ఆందోళనకారులు ఇబ్బందులు సృష్టిస్తారో అని. కానీ అంత పరిస్థితి కనిపించలేదు. కరెక్టుగా బంద్ తర్వాతి రోజు నుండి దీపావళి సెలవులు రావడంతో హైదరాబాద్, ఇతర పట్టణాల నుంచి సొంతూర్లకు వెళ్లాలనుకున్న వారికి సందులో సడేమియాగా ఆటోల వారు, ప్రైవేట్ వావానాల వారు ఛార్జీలను రెండు, మూడింతలు చేయడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పాఠశాలలు, కళాశాలలు మూసేయడంతో విద్యార్థులకు నష్టం వాటిల్లింది. దుకాణాలు యధావిధిగా తెరిచారు. చిత్రమేమిటంటే శనివారం బంద్ ఉన్నట్లు తమకు సమాచారం కూడా ఇవ్వలేదని పలు దుకాణాల వారు అంటున్నారు. ఇదీ బంద్‌పై రాజకీయ పార్టీల నిబద్ధత అని సామాన్య ప్రజల ఆవేదన. న్యాయస్థానం మాత్రం తమ పని తాము నింపాదిగా చేస్తూ ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పటిలోగా నిర్వహిస్తారో చెప్పాలంటూ తాఖీదు జారీ చేసింది.

స్థానిక సంస్థలకే పరిమితమైతే..?

ఈ రిజర్వేషన్ల వివాదం స్థానిక సంస్థల ఎన్నికలకే పరిమితమైతే ఉపయోగం అంతంత మాత్రమే అని విద్యావంతుల ఆవేదన. శాసనసభ, లోక్‌సభ ఎన్నికలతో పాటు ప్రభుత్వ ఉద్యోగాల్లో సైతం బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించేలా సవరణ చేస్తేనే ప్రయోజనం ఉంటుందని వారి వాదన.. ఏం జరుగుతుందో భవిష్యత్తే నిర్ణయిస్తుంది.

## ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడికి హైదరాబాద్ లో ర్యాలీ





రామకుప్పం**అక్షర విజేత :** మండల పరిధిలోని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ నాయకులు కుప్పంలోని అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎంపీ ప్రకాష్ మాదిగ కుప్పం నియోజకవర్గ ఎం ఎస్ పి. కో ఇంచార్జ్ పి వెంకటేష్ మాదిగ మీడియా సమావేశంలో మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయి పై జరిగిన దాడిని ఖండిస్తూ నవంబర్ 1న హైదరాబాదులో దళితుల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టేలా ఆత్మగౌరవ ర్యాలీని చేపట్టాలని కుప్పం నియోజకవర్గంలో అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కుప్పం గౌరవ అధ్యక్షుడు పాపన్న మాదిగ, కుప్పం మండలం అధ్యక్షుడు రాజేష్ మాదిగ ఎంఎస్పి రామకుప్పం మండల ఇన్చార్జ్ గోవింద మాదిగ రామకుప్పం ఎంఎస్పి అధ్యక్షుడు రాజేష్ మాదిగ ఎమ్మార్పీ యువసేన అధ్యక్షుడు పలని మాదిగ రమేష్ మాదిగ జి వెంకటేష్ మాదిగ శంకర్ గణేష్ మాదిగ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## తాజాగా 51 మందికి రూ.28.03 లక్షలు మంజూరు



మైలవరం,**అక్షర విజేత :** విజయవాడ రూరల్ రిపోర్టర్ విజయవాడ రూరల్,గొల్లపూడి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన ఆర్థిక సాయాన్ని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు శనివారం చెక్కులు,ఎల్.ఓ.సీల రూపంలో లబ్ధిదారులకు అందజేశారు.మైలవరం నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో 51 మందికి రూ.28,03,743లు ఆర్థికసాయం తాజాగా మంజూరైంది.విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి లోని ఎమ్మెల్యే కార్యాలయంలో 47 మందికి సీఎంఆర్ఎఫ్ రీ ఎంబర్స్ మెంట్ చెక్కులను, నలుగురికి లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్.ఓ.సి)లను,సీఎం చంద్రబాబు నాయుడు సందేశ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ.. లబ్ధిదారుల ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. కూటమి ప్రభుత్వ హయాంలో సీఎంఆర్ఎఫ్ నుంచి సత్వరం ఆర్థికసాయం అందుతుందన్నారు. పేదలకు ఆర్థిక భరోసాగా ముఖ్యమంత్రి సహాయనిధిని నిలుస్తుందన్నారు.రెడ్డిగూడెం మండలంలోని ఏడుగురికి రూ.2,20,209లు, మైలవరం మండలంలోని 20 మందికి రూ.9,53,901లు, జి.కొండూరు మండలంలోని 9 మందికి రూ.5,31,295లు, ఇబ్రహీంపట్నం మండలంలోని ఏడుగురికి రూ.4,33,981లు, విజయవాడ రూరల్ మండలంలోని నలుగురికి రూ.2,44,357లు మొత్తం 47 మందికి రూ.23,83,743లు మంజూరైనట్లు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ వెల్లడించారు.ఇవికాక మరో నలుగురికి రూ.4,20,000లు లెటర్ ఆఫ్ క్రెడిట్ కింద వైద్య సేవలు, శస్త్రచికిత్సల నిమిత్తం ఆర్థికసాయం మంజూరు అయినట్లు వెల్లడించారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## భారీ తుఫాన్ నేపథ్యంలో తాసిల్దార్ కార్యాలయంలో కంట్రోల్రూమ్ ఏర్పాటు

### తాసిల్దార్ షేక్ మొహమ్మద్ హుస్సేన్ వెల్లడి



చిలకలూరిపేట **అక్షర విజేత :** చిలకలూరిపేట మండల పరిధిలో ముందస్తు జాగ్రత్తగా పలు చర్యలు చేపట్టడంతో పాటు రెవిన్యూ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్టు తాసిల్దార్ షేక్ మొహమ్మద్ హుస్సేన్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా పట్టణం నుంచి వేలూరు గ్రామం వెళ్లే దారిలో ఉన్న చప్టా మునిగిపోయే ప్రమాదం ఉందని ఈ పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తూ ప్రవాహం పెరిగిన వెంటనే రాకపోకలు నియంత్రణ చేసే విధంగా చర్యలు తీసుకున్నట్టు ఆయన తెలిపారు. అదేవిధంగా నరసరావుపేట నుంచి కమ్మవారిపాలెం వెళ్లే మార్గంలో లో లెవెల్ చప్టా ఉన్నట్టు అక్కడ కూడా ఇదే విధంగా చర్యలు చేపట్టినట్టు తాసిల్దార్ తెలిపారు. తుఫాన్ నేపథ్యంలో ప్రజలు కూడా తగు జాగ్రత్తలు చేపట్టాలని అవసరమైతే కంట్రోల్ రూమ్ కు గాని 9849904025 కు ఫోన్ చేసి సహాయకు చర్యలు పొందాలని తాసిల్దార్ తెలిపారు.

## లీలావతి హాస్పిటల్స్‌లో విజయవంతమైన ఎలక్టివ్ సిజేరియన్



చిలకలూరిపేట **అక్షర విజేత :** పట్టణంలోని లీలావతి హాస్పిటల్స్‌లో లావు సుష్మ ఆధ్వర్యంలో ఒక గర్భిణికి పునరావృతం ఎలక్టివ్ ఎల్ ఎస్ సి ఎస్ (సిజేరియన్) ఆపరేషన్ విజయవంతంగా జరిగింది. వైద్యులు ముందుగా నిర్ణయించిన తేదీ ప్రకారం జరిగిన ఈ శస్త్రచికిత్స ద్వారా 3 కిలోల బరువున్న ఆరోగ్యకరమైన ఆడ శిశువు జన్మించింది. తల్లి, బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నారని, డాక్టర్ లావు సుష్మ పర్యవేక్షణలో వారికి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని హాస్పిటల్ వర్గాలు తెలియజేశాయి.డాక్టర్ లావు సుష్మ అనుభవం, లీలావతి హాస్పిటల్స్‌లో ఉన్న అత్యాధునిక సదుపాయాల వల్ల సంక్లిష్టమైన పునరావృత సిజేరియన్ కూడా సురక్షితంగా పూర్తయ్యిందని పలువురు అభినందించారు.

## బనవాసి జవహర్ నవోదయ విద్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమం



ఎమ్మిగనూరు **అక్షర విజేత :** జవహర్ నవోదయ విద్యాలయ బనవాసిలో నేడు జాతీయ అంధత్వ నివారణ సంస్థ లో భాగంగా కర్నూల్ జిల్లా అంధత్వ ఆధ్వర్యంలో మరియు ఆలుమిని ట్రస్ట్ అనుసంధానముతో (14 వ బ్యాచ్ ) విద్యార్థులప్రోత్సాహంతో ఈ కార్యక్రం జరిగినది. కార్యక్రమంలోప్రిన్సిపాల్ ఈ .పద్మావతి మాట్లాడుతూ, దృష్టి లోపం ఉన్న విద్యార్థులందరికీ కంటి పరీక్షలు చేసి వారికి కంటి అద్దాలు వితరణ చేపట్టారు. మా విద్యాలంలో మా పూర్వ విద్యత్తుల సహకారంతో ఇలాంటి కార్యక్రమం జరగటం చాల ఆనందంగా ఉంది. ముందు ముందు ఇలాంటి కార్యక్రమములు మరిన్ని జరగాలని కోరుతున్నాను. కర్నూల్ జిల్లా ఆప్తాల్ మిక్ ఆఫీసర్స్ 1. మహేశ్వర రెడ్డి , 2. పరమేశ్వరరెడ్డి విద్యార్థులందరికీ కంటి పరీక్షలు నిర్వహించి కార్యక్రమాన్ని జయప్రదం చేసారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ ఉపాధ్యాయులు కె. వెంకటేశ్వర్లు (టి .జి .టి తెలుగు ), స్టాఫ్ నర్స్ డి. శిరీష వెంకటేష్, రవిశంకర్, సుచరిత , మునిసుబ్బయ్య అలాగే ఆలుమిని విద్యార్థులు మహేష్, కిషోర్ , కృష్ణ , రఘునాథ్, శివప్రసాద్ ,చంద్రమోహన్ పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా చిన్నటేకూర్ గ్రామం సమీపంలో జరిగిన బస్సు అగ్ని ప్రమాదంపై

### తీవ్ర విచారం వ్యక్తం చేసిన బిజెపి నాయకులు గురురాజ్ దేశాయ్



ఎమ్మిగనూరు **అక్షర విజేత :** దేశాయ్ నెట్వర్క్ అధినేత మరియు బిజెపి ఆత్మనిర్భర్ భారత్ సంకల్ప్ అభియాన్ ఎమ్మిగనూరు మరియు మంత్రాలయం ఇంచార్జి గురురాజ్ దేశాయ్ గారు ఈ దుర్ఘటన మీద స్పందిస్తూ బస్సు దగ్ధమైన ఘటన తీవ్రంగా కలచివేసిందని తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, గాయపడిన వారికి తక్షణ వైద్యం మరియు అవసరమైన సహాయం త్వరితగతిన క్షతగాత్రులకు అందించాలని జిల్ల యంత్రాంగాన్ని కోరారు. మృతుల కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలియచేశారు. ఈ దుర్గటన కారణంగా తీవ్రంగా ఖండిస్తూ గతంలో కొద్దిరోజుల క్రితం కర్నూలు మరియు ఎమ్మిగనూరు రహదారి మద్యలొ ప్రయాణిస్తున్న శ్రీనివాస ట్రావెల్స్ బస్ కూడ సుమారుగా 40 మంది ప్రయాణీకులతో వెళు ,ండగా అధికవేగం కారణంగా బోల్తా పడిందని అలాగె ఈ రొజు కూడ ఇంత భాదాకరమైన దుర్ఘటన జరగడం చూస్తుంటే ప్రైవేట్ ట్రావెల్స్ ప్రయాణీకుల భద్రతను దృష్టిలొ పెట్టకుండా భాద్యతలేకుండా ధనార్జనే ధ్యేయంగా ట్రావెల్స్ నడుపుచున్నారని, కాబట్టి ఇలాంటి దుర్ఘటనలు పునరావృత్తం కాకుండగా ప్రైవట్ ట్రావెల్స్ వారిని ఎంతటివారైనా వదలకుండా వారిమీద కఠిన చర్యలు తీసుకుని ప్రయాణీకుల ప్రాణాలను కాపాడాలని జిల్లాయంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. అలాగే అంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్తానం కూడా ఇలాంటి దుర్ఘటనలు బవిష్యత్తులో సంభవించకుండా సుమోటాగా కేసును తీసుకుని ప్రైవేట్ ట్రావల్స్ యాజమాన్యానికి కఠిన శిక్ష విధించేలా తీర్పులు ఇవ్వాలని కోరారు.

## పాయకరావుపేటలో ఘనంగా నాగేంద్రుని పూజలు

### నాగదేవతలకు క్షీరాభిషేకం చేసిన

### వైసిపి జిల్లా అధికారి ప్రతినిధి దగ్గుపల్లి సాయిబాబా



పాయకరావుపేట **అక్షర విజేత :** హిందూ సంస్కృతి సాంప్రదాయాల ప్రతీక నాగుల చవితి పర్వదినం సందర్భంగా కార్తీక శుద్ధ చవితి శనివారంనాడు మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో భక్త జనాలు వ్యవసాయ క్షేత్రాల్లోని పుట్టల వద్ద నాగేంద్రునికి ప్రత్యేక పూజలు, క్షీరాభిషేకాలు ఘనంగా నిర్వహించారు. నాగుల చవితి పర్వదినం సందర్భంగా వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి దగ్గుపల్లి సాయిబాబా కుటుంబ సమేతం సహా బందుగణంతో పట్టణంలోని వ్యవసాయ క్షేత్రంలో గల పుట్ట మీద నాగ దేవతలకు ఘనంగా క్షీరాభిషేకం,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా ముందుగా ఆయన కుటుంబ సభ్యులు, బంధుగణంతో కలిసి పసుపు,కుంకుమ తదితర పూజాదికాలతో పుట్టను అలంకరించారు.ఆ తర్వాత నాగ దేవతలకు పుట్ట మీద పళ్ళు, కాయలు,క్షీరాన్నం నైవేద్యంగా పెట్టిన మీదట పుష్పాలు, పాలు,చలిమిడి,చిమ్మిడి,తాటి గుంజెలతో వైసిపి జిల్లా అధికార ప్రతినిధి దగ్గుపల్లి సాయి బాబా ప్రత్యేక పూజలు నిర్వహించారు.నాగ దేవతలను సేవించిన తర్వాత తీర్థప్రసాదాలు స్వీకరించారు. నాగుల చవితి పర్వదినం రోజున భక్త జనాలు నాగదేవతలను పూజించడం ద్వారా కూడా శివునిపై తమకున్న భక్తి పారవశ్యాన్ని చాటుకుంటారన్నది మన పూర్వీకుల ఉవాచ.నాగుల చవితి రోజున పుట్టలో పాలు పోసి,శివుని నాగేంద్రుడిగా భావించి పూజిస్తే సర్వరోగాలు నయం అవుతాయని నమ్మకం.హిందూ సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా భక్త జనాలు ఎంతో భక్తి పారవశ్యంతో పండగ వాతావరణంలో నాగుల చవితి పర్వదినాన్ని జరుపుకోవడం ఏనాటి నుంచో ఆనవాయితీగా వస్తోన్న విషయం తెలిసిందే.అందుకే భక్త జనాలు ప్రతి ఏటా కార్తీక శుద్ధ చవితి రోజున వచ్చే నాగుల చవితి పర్వదినం నాడు నాగ దేవతలను సేవించి తరిస్తారు.

## న్యూ ఎస్సీ కాలనీ నుండి కలగట్లకు వెళ్లే మార్గంలో వంకపై బ్రిడ్జ్ ఏర్పాటు చేయాలి

### బి ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రామతీర్థం అమ్రేష్ కదిరి కోట బతుకమ్మ



ఎమ్మిగనూరు **అక్షర విజేత :** బి ఎస్ ఎస్ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షుడు రామతీర్థం అమరేష్ నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ కర్నూల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు కదిరికోట బతుకమ్మలు ఆవేదన వ్యక్తం చేశారు ఎమ్మిగనూరు పట్టణం న్యూ ఎస్సీ కాలనీ నుండి కలుగట్లకు వెళ్లే మార్గంలో వంక ఉధృతంగా ప్రవహిస్తూ వాహనాలకు, ప్రజలకు ఇబ్బంది కలగడంతో బిఎస్ఎస్, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు ఈరోజు వంకను పరిశీలించారు ఈ సందర్భంగా రామతీర్థం అమరేష్, కదిరికోట బతుకమ్మ లు మాట్లాడుతూ ఎమ్మిగనూరు నియోజకవర్గ శాసనసభ్యులు బీవీ జగనేశ్వర్ రెడ్డి రోడ్ల నిర్మాణంలో భాగంగా 15 కోట్లు నిధులను ప్రభుత్వం ద్వారా కేటాయించడం జరిగిందన్నారు, తక్షణమే ఆ బడ్జెట్ తో కొంత మేరకు న్యూ ఎస్సీ కాలనీ నుండి కలుగట్లకు వెళ్లే మార్గంలో వంకపై బ్రిడ్జి వేసి ప్రహరి గోడ నిర్మించి ఇక్కడ ప్రజల రాకపోకలకు అంతరాయం లేకుండా చేయాలని కోరారు, అంతేకాకుండా ఎమ్మిగనూరు పట్టణంలో పదుల సంఖ్యలో ఉన్న ప్రైవేట్ హాస్పిటల్స్ పై చర్యలు తీసుకోవాలన్నారు, హాస్పిటల్ నుండి విడుదలయ్యే వ్యర్థాలు, కాలుష్యం ఈ వంక లో పేరుకుపోయి ఎస్సీ ప్రజలకు, పిల్లలకు ప్రాణాంతక వ్యాధులు వస్తున్నాయని తెలిపారు. తక్షణమే ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్న ప్రైవేట్ హాస్పిటల్స్ ను సీజ్ చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో బి ఎస్ ఎస్ నాయకులు నరసప్ప, ఉపేంద్ర నాథ్, నరసింహారావు, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ మహిళ నాయకురలు కల్పన, కావ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ లోన్లు వెంటనే విడుదల చేయాలి:కోట సుబ్బు మాదిగ



పల్నాడు జిల్లా **అక్షర విజేత :** పల్నాడుమాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ ఆదేశాల మేరకు ఈ రోజు పల్నాడు జిల్లాలో ఎస్సీ ఎస్టీల సమస్యల పరిష్కార వేదిక లో ఎస్సీ కార్పొరేషన్ లోన్లు వెంటనే విడుదలచేయాలని పల్నాడు జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరుతూ అలాగే నిరుపేద కుటుంబాలుకు ప్రవేట్ హాస్పటల్లో అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు ప్రభుత్వం ఎన్టీఆర్ వైద్య సేవ పథకం ద్వారా సేవలందిస్తున్న పూర్తిగా అమలు కావడం లేదని దీనివల్ల పేద ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిన ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి కోట సుబ్బు మాదిగ. ఎమ్మార్పీఎస్ పల్నాడు జిల్లా కో కన్వీనర్ గుండాల నగేష్ మాదిగ. ఎమ్మార్పీఎస్ వినుకొండ ఇంచార్జ్ పచ్చి గోళ్ళ సుధాకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయుకులు గార్లపాటితాతదారులు పాల్గొన్నారు దాసు మాదిగ ఎమ్మార్పీఎస్ పట్టణ యువజన నాయుకులు పాలేపోగు వరుణ్ మాదిగ తాతదారులు పాల్గొన్నారు.

## లిఫ్ట్ ట్రాన్స్ఫార్మర్, దేవస్థానం లక్షల రూపాయల దొంగతనం..

### 6.50 లక్షల విలువైన సొత్తు ఎత్తుకెళ్లిన దొంగలు.



గణపవరం **అక్షర విజేత :** నాదెండ్ల మండల పరిధిలోని గణపవరం గ్రామంలో ఒకే రోజు వరుసగా జరిగిన రెండు చోరీలతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు.ఒకే రాత్రిలో రెండు వేర్వేరు ప్రదేశాల్లో దొంగల బృందం చోరీలకు పాల్పడి దాదాపు రూ.6.50 లక్షల విలువైన సొత్తును ఎత్తుకెళ్లిన ఘటన గ్రామంలో కలకలం రేపింది.గ్రామ పరిధిలోని లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ట్రాన్స్ఫార్మర్ పగలగొట్టి దుండగులు రాగి తీగలను దొంగిలించినట్లు తెలిసింది.సుమారు 180 కిలోల రాగితీగలను ఎత్తుకెళ్లినట్లు లిఫ్ట్ ఇరిగేషన్ నిర్వహకులు తెలిపారు.వాటి మార్కెట్ విలువ సుమారు రూ.6 లక్షలుగా ఉంటుందని వారు పేర్కొన్నారు.ఇక అదే రాత్రి గ్రామంలోని వీరాంజనేయ స్వామి దేవస్థానంలోనూ మరో చోరీ జరిగింది. అక్కడ విలువైన వస్తువులను దొంగలు ఎత్తుకెళ్లగా, దాని విలువ దాదాపు రూ.50 వేలుగా దేవస్థానం కమిటీ సభ్యులు తెలిపారు.ఘటనలపై సమాచారం అందుకున్న నాదెండ్ల పోలీసుల ఎస్ఐ పుల్లారావు బృందంతో కలిసి రెండు ఘటనాస్థలాలను పరిశీలించారు. బాధితుల ఫిర్యాదుల మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. వరుస చోరీల నేపథ్యంలో గ్రామ ప్రజల్లో భయం నెలకొంది.

## రాజవంశీకుల శాసనం అబద్ధమా

**కొత్త శాసనాలు బయటపడితే పాతవి మూలకు పడేయాలా? ఇదేం వాదన! సామంతుడో, మరెవరో వేసిన తామ్ర శాసనాలకు ఉన్న విలువ స్వయానా రాజవంశీకులే వేసిన బయ్యారం శాసనానికి లేదా? ఇదేం శాస్త్రీయత?! (కాకతీయులపై కొత్త వెలుగులు%-% సెప్టెంబర్ 28). అది పవర్ పాయింట్ ప్రదర్శన అయినా, ఐమాక్స్ తెర మీద ప్రదర్శన అయినా నిజాలు తారుమారవుతాయా? క్రీ.శ 956 నాటి దానార్ణవుని 'మాంగల్లు దాన శాసనం' కాకర్త్య గుండన వంశక్రమాన్ని వెనుకకు మూడు తరాల వరకు ప్రస్తావించింది. కాకతీయ వంశం, గుండియ రాష్ట్రకూట, ఎర్రియ రాష్ట్ర కూట (భార్య వంధ్యనాంబ), కాకర్త్య గుండన... ఈ శాసనంతో హనుమకొండకు చెందిన మొదటి తరం కాకతీయులను కలపడంలో నాటి చరిత్రకారులు విఫలమైన సందర్భంలో, 1966లో ఆవిష్కరించిన బయ్యారం చెరువు శాసనం కాకతీయ వంశక్రమాన్ని సంపూర్ణంగా వివరించింది. దీంతో కాకతీయ వంశక్రమంపై అప్పటివరకు ఉన్న సందేహాలన్నీ పటాపంచలు అయ్యాయి! మాంగల్లు శాసనంలో 4 నుంచి 9 తరాలు వర్ణనతో, రుద్రదేవుడి అనుమకొండ శాసనంలో 12, 13 తరాల వర్ణనతో, బయ్యారం శాసనంలోని 14 తరాల వరకు పోల్చి చూస్తే, ఎట్టి భేదం లేకుండా బయ్యారం శాసనం కాకతీయుల వంశవృక్ష నిరూపణకు ప్రబల సాక్ష్యంగా నిలిచింది. దుర్జయ వంశం%-% వెన్నయ%-% మొదటి గుండన%-% రెండవ గుండన%-% మూడవ గుండన%-% ఎర్రియ%-%పిండి గుండన(కాకర్త్య గుండన)%-% ఇలా గణపతి దేవుడి వరకు 14 తరాల వరకు సాగుతుంది. ఈ విధంగా కాకతీయ వంశక్రమంపై బయ్యారం చెరువు శాసనం మనకు ఒక స్పష్టత ఇస్తుంది. ఎందుకంటే ఇది స్వయానా కాకతీయ వంశస్థులే వేయించారు కాబట్టి! (ఈ శాసనాన్ని వేయించింది గణపతి దేవుడి చెల్లెల్కైన మైలమాంబ%-% ఈమె నతవాటి వక్కటి మల్లరుద్రుని భార్య.) కాకతీయ వంశస్థాపకుడు అయిన వెన్ననృపుడు పృథ్విని కాకతీ పట్టణం నుంచి పాలించాడని స్పష్టంగా చెబుతున్నది (గణపతి దేవుడి గారవపాడు దాన శాసనం కూడా ఇదే విషయాన్ని తెలుపుతున్నది). ఈ వెన్నయ్య, ఆయన సైన్యంతో కలిసే, రాష్ట్రకూట రాజ్కైన దంతిదుర్గుడు... బాదామి చాళుక్యులపై విజయాన్ని సాధించి, ఆ రాజ్య భాగాలను కలుపుకున్న తరువాతే రాష్ట్రకూట రాజ్యాన్ని స్థాపించాడు! కాకతీయుల వంశానికే గాక వారి చరిత్రకు సంబంధించి కూడా బయ్యారం శాసనం ఆయువుపట్టు లాంటిది, అటు తర్వాత ఎక్కడ ఏ శాసనాలు దొరికినా (అవి శిలాశాసనాల్కైనా, రాగిరేకుల శాసనాల్కైనా, సాహిత్యాధారాల్కైనా) ఇప్పటివరకు బయల్పడిన అతిపెద్ద పూదండ లాంటి వేల కాకతీయ శాసనాలలో (వాటిలో ఏద్కైనా అదనపు సమాచారం ఉంటే) అవి ఒక పుష్పంలా ఒదిగిపోగలవే తప్ప, వాటికవే చరిత్రను తిరగరాయలేవు! అలా రాయాలని అభిలషించేవారు స్వయానా కాకతీయ రాజవంశీకులు వేసిన తమ వంశవృక్ష శాసనాన్ని చరిత్రలో కనుమరుగు చేయాల్సి ఉంటుంది!! మొదటి తరం కాకతీయులు బయలుదేరిన కాకతీపురం విషయానికొస్తే... ఊహలే సిద్ధాంతాలకు దారితీస్తాయి, సిద్ధాంతాలు పరికల్పనలకు... అంటే ప్రయోగాలకు దారితీస్తాయి. మొహంజోదారో నగరం బయలు పడకముందు 1920లో జాన్ మార్షల్ మదిలో ఊహలే ఉన్నాయి, అక్కడ ఎందుకు ప్రాచీన అవశేషాలు దొరుకుతున్నాయని! ఆ తర్వాత ఆయన ఒక సిద్ధాంతాన్ని నిర్మించుకుని, నిరూపణ కోసం అక్కడ తవ్వకాలు చేశాడు. మొహంజోదారో నగరాన్ని ప్రపంచం ముందు నిలబెట్టాడు! ప్రాచీన కాకతీపురానికి సంబంధించి హన్మకొండకు దగ్గరలోని కక్కిరాలపల్లి, కట్రియాల గ్రామ పేర్లలో కాకతీయ నామ సామ్యం ఉంది. పంథిని, కట్రియాల, కక్కిరాలపల్లిని కలుపుతూ ఒక త్రిభుజాన్ని గీస్తే ఆ మధ్యలో ప్రాచీన విశేషాలు ఇబ్బడి ముబ్బడిగా దొరికాయి. ఆ ప్రాచీన అవశేషాల్ని ఆయా గ్రామాల్లో నేటికీ చూడవచ్చు. పంథిని గ్రామశివారులో రెండు పురాతన గుళ్లు ఉన్నాయి. వాటిలో విగ్రహాలు లేవు, ఆ గుళ్లకు ఓ పేరంటూ లేదు. అయితే అవి సకలేశ్వరాలయం, గుండేశ్వర భట్టారక ఆలయం ఎందుకు కాకూడదు? ప్రాచీన కాలంలో ప్లేగు, కలరా లాంటి వ్యాధులు వచ్చినప్పుడు ఊళ్లకు ఊళ్లే నిర్మానుష్యమయ్యేవి. చావగా మిగిలిన వాళ్ళు కట్టుబట్టలతో ఇతర ప్రాంతాలకు వలస వెళ్లి, అక్కడ మళ్లీ గ్రామాలను నెలకొల్పుకునేవారు! అలా ఆ కాకతీపురం నుంచి ఇరువైపులా వెళ్లిపోయిన ప్రజా సమూహాలే ఈ కట్రియాల, కక్కిరాలపల్లి లాంటి గ్రామాలను నిర్మించుకున్నాయని శాస్త్రీయంగా ఊహించవచ్చు! అందుకే ఈ రెండు గ్రామాల పేర్లలో కాకతీపుర నామ సామ్యం మనకు స్పష్టంగా కనిపిస్తుంది. ఇక్కడ తవ్వకాలు సాగించి, ఏ ఆధారం దొరకక, ప్రయత్నం విఫలమైనప్పుడు మాత్రమే... సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలంలోని కాగిత (కాకతీయ) రామచంద్రపురం కాకతీపురమా? లేక అదే జిల్లాలో కోదాడ మండలంలో దొండపాడు గ్రామంలో గల 'కాకతమ్మ బీడు'ను తవ్వితే కాకతీపురం బయలుపడుతుందా? లేక కర్ణాటక రాష్ట్రంలోని బెల్గాం పట్టణానికి 12 మైళ్ళ దూరంలో కాకతీయ అనే గ్రామం ఉందని కర్ణాటక చరిత్రలో ఉంది, మరి అదా? అదీ కాకపోతే నేటి మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లాలోని కాందారపురము నుంచి కాకతీయులు బయలుదేరినట్టుగా ప్రతాప చరిత్ర తెలుపుతున్నది, మరి ఇది నిజమా? ఇవన్నీ మనం శాస్త్రీయంగా తేల్చుకున్నాక మాట్లాడుకోవల్సి ఉన్నది! స్వస్తివాక్యం ఏమంటే%-% స్థానిక చారిత్రక అస్తిత్వం నిలుపుకోవడానికి ఆరాటపడే మాలాంటి వాళ్ళమంతా అడిగే ప్రశ్న ఒక్కటే! ఎక్కడో ఏదో ఒక శాసనం బయలు పడినంత మాత్రాన ఆ ఒక్క శాసనమే కాకతీయ చరిత్రను మొత్తం తిరగ రాయగలదా? అలాంటప్పుడు అంతకు ముందున్న వేల శాసనాల అస్తిత్వం మాటేమిటి**

# బెల్లంముక్కతో ఎన్నో సమస్యలు దూరం

**వీటితో కలిపి తింటే సూపర్ బెనిఫిట్స్!**

**బీపీ, రక్తహీనత, అజీర్తి నెలసరి సమస్యలకు చెక్**

**విటమిన్లతో పాటు అనేక ఖనిజాలు పుష్కలం!**



జీర్ణ సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడుతున్నారా? అయితే బెల్లం తినాల్సిందే! మలబద్ధకం సమస్య వేధిస్తోందా? దానికీ బెల్లమే పరిష్కారం! నెలసరి నొప్పులతో బాధపడుతున్నారా? బెల్లం ఉందిగా! ఇలా చెప్పుకుంటూ పోతే బెల్లం తింటే నయం కాని అనారోగ్యమంటూ ఉండదంటే అది అతిశయోక్తి కాదని నిపుణులు చెబుతుంటారు. అయితే ఈ బెల్లాన్ని నేరుగా కంటే కొన్ని పదార్థాలతో కలిపి తీసుకుంటే దాని సుగుణాలు రెట్టింపు అవుతాయంటున్నారు. ఫలితంగా ఆయా ఆరోగ్య సమస్యల్ని తగ్గించడంలో బెల్లం మరింత ప్రభావవంతంగా పని చేస్తుందని వెల్లడిస్తున్నారు. అజీర్తి దగ్గర నుంచి ఆకలిని అదుపు చేసే దాకా, నెలసరి సమస్యల్ని తగ్గించడం నుంచి చనుబాలు ఉత్పత్తి చేసే దాకా ఇలా ప్రతి ఒక్కటీ బెల్లంతో ముడిపడి ఉంటుందని వివరిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే బెల్లాన్ని ఏయే పదార్థాలతో కలిపి తీసుకుంటే ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు చేకూరతాయో ఇప్పుడు తెలుసుకుందాం.బెల్లంలో క్యాల్షియం, మెగ్నీషియం, పొటాషియం వంటి ఎన్నో ఖనిజాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇంకా బి-కాంప్లెక్స్, సి, డి 2, ఇ వంటి విటమిన్లు నిండి ఉన్న బెల్లాన్ని తీసుకుంటే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూరతాయని వెల్లడిస్తున్నారు. దీని వల్ల బీపీని అదుపు చేయడం, శరీరానికి తక్షణ శక్తిని అందించడం, నెలసరి నొప్పుల నుంచి ఉపశమనం కలిగించడం, రక్తహీనతను తగ్గుతుందని వివరిస్తున్నారు.

### బెల్లం నెయ్యి

ఈ రెండూ కలిపి తీసుకుంటే మలబద్ధకం సమస్య నుంచి విముక్తి పొందచ్చు. బెల్లంంధని యాలు: ఇలా తీసుకుంటే నెలసరి సమయంలో అధిక రక్తస్రావం, నొప్పుల నుంచి విముక్తి పొందచ్చు. ఇంకా స్పాటింగ్ మాత్రమే అవుతోందని బాధపడే వారికి ఆ సమస్య



తగ్గి ఎప్పటిలాగే పిరియడ్స్ ప్రారంభమవుతాయట.

### బెల్లం సోంపు

ఇది నోటి దుర్వాసనను దూరం చేస్తుంది. అంతేకాకుండా దంతాలపై పాచి పేరుకుపోకుండా చూసుకోవచ్చు.

### బెల్లం మెంతులు

ఇలా రెండు కలిపి తీసుకుంటే జుట్టు ఆరోగ్యం రెట్టింపు అవుతుంది. కుదుళ్లు దృఢంగా మారడమే కాకుండా.. తెల్ల జుట్టు రాకుండా జాగ్రత్తపడచ్చు.

### బెల్లం గోంద్

ఎముకల్ని దృఢంగా చేయడానికి ఈ ఫుడ్ కాంబినేషన్ చక్కగా



ఉపకరిస్తుందని నిపుణులు అంటున్నార. అలాగే పాలిచ్చే తల్లులు తీసుకుంటే చనుబాలు పుష్కలంగా ఉత్పత్తి అవుతాయని తెలిపారు.

### బెల్లం అలీవ్ గింజలు

మనం తీసుకునే ఆహారంలోని ఫోలికామ్లం, ఐరన్‌ను శరీరం త్వరగా గ్రహించేందుకు ఈ ఫుడ్ కాంబినేషన్ తోడ్పడుతుందని తెలిపారు. ఇక చర్మంపై ఏర్పడిన పిగ్మెంటేషన్‌ని తగ్గించడంతో పాటు జుట్టు పెరుగుదలకూ దోహదం చేస్తుందని వివరించారు.

### బెల్లం నువ్వులు

ఈ రెండింటిని కలిపి తినడం వల్ల దగ్గు, జలుబు, ఫ్లూ వంటివి దరిచేరకుండా కాపాడుతుంది.

### బెల్లంంపల్లీలు

శరీరంలో సత్తువను పెంచడానికి, ఆకలిని అదుపు చేయడానికి, ఆహారపు కోరికల్ని తగ్గించడానికి ఈ ఫుడ్ కాంబినేషన్ అద్భుతంగా పని చేస్తుందని నిపుణులు అంటున్నారు.

బెల్లంంపసుపు: ఈ రెండూ కలిపి తీసుకుంటే రోగనిరోధక శక్తిని పెంచుకోవచ్చని చెబుతున్నారు.

బెల్లంంశొంఠి పొడి: వీటిని కలిపి తినడం వల్ల జ్వరం నుంచి త్వరగా కోలుకోవచ్చు. ఇంకా శరీరంలోని వాపును తగ్గించడానికి ఇది దోహదం చేస్తుంది.

# 'ఇవి తింటే యూరిక్ యాసిడ్ తగ్గిపోతుంది'

**బెస్ట్ రిజల్ట్స్ కోసం ఎప్పుడు తినాలి ?**

**ఈ 6 పదార్థాలు తీసుకుంటే యూరిక్ యాసిడ్ తగ్గతుందట!**

**ఎలా తీసుకుంటే మంచి లాభాలు ఉంటాయో తెలుసా ?**

ఈ మధ్య కాలంలో చాలా మంది యూరిక్ యాసిడ్ సమస్యతో బాధపడుతున్నారు. శరీరంలో యూరిక్ యాసిడ్ లెవల్స్ పెరగడం వల్ల నొప్పితో పాటు గౌట్, కిడ్నీలో రాళ్లు వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. దీంతో అనేక మందులతో పాటు ఆహార నియమాలు పాటిస్తుంటారు. అయితే కొన్ని డ్రై ఫ్రూట్స్ తీసుకోవడం వల్ల ఈ సమస్య నుంచి తప్పించుకోవచ్చని సూచిస్తున్నారు. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్?ఫ్లమేటరీ గుణాలు.. యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గేలా చేస్తాయని వెల్లడిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అవేంటి వాటిని ఎప్పుడు, ఎలా తినాలో ఇప్పుడు తెలుసుకుందాం.యూరిక్ యాసిడ్ఎలా ఏర్పడుతుంది.మనం రోజూ తీసుకునే ఆహారంలోని ప్రొటీన్ల నుంచి ప్యూరిన్ అనే రసాయనం విచ్ఛిన్నం చెంది యూరిక్ యాసిడ్‌గా ఏర్పడుతుంది. ఇలా ఏర్పడిన యూరిక్ యాసిడ్ ఎప్పటికప్పుడూ మూత్రం ద్వారా బయటకు వెళ్లిపోతుంది. కానీ కొన్ని సందర్భాల్లో యూరిక్ యాసిడ్ ఎక్కువగా ఉత్పత్తి కాగా, అంతే స్థాయిలో మూత్రం ద్వారా సరిగ్గా బయటకు వెళ్లనప్పుడు సమస్య వస్తుంది. యూరిక్ యాసిడ్ విసర్జన సరిగ్గా జరగక అది రక్తంలోని నిలిచిపోతుంది. అలా నిలిచిపోయిన యూరిక్ యాసిడ్ స్ఫటికాలుగా మారి కీళ్లు, కీళ్ల చుట్టూ ఉండే కణజాలాల్లో పేరుకుపోయి హైపర్? యూరిసిమియాకు దారి తీస్తుంది.



**వాల్ నట్స్ :** ఇందులో పుష్కలంగా ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ వాపు, నొప్పిని తగ్గించడంలో బాగా ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇంకా యూరిక్ యాసిడ్‌ను తొలగించి కిడ్నీ పనితీరును మెరుగపరచడంలోనూ సాయపడుతుందని వెల్లడిస్తున్నారు.2-3 వాల్ నట్స్‌ను ముందు రోజు రాత్రి నీటిలో నానబెట్టాలి. అనంతరం పరగడుపునే తినవచ్చని లేదా స్మూతీలు, సలాడ్?తో పాటు తీసుకోవాలని చెబుతున్నారు.

**పిస్తా :** పిస్తాల్లో పాలీఫినాల్స్, యాంటీ ఆక్సిడెంట్లు గుణాలు పుష్కలంగా ఉంటాయని నిపుణులు అంటున్నారు. ఇవి యూరిక్ యాసిడ్, వాపు పెరిగేందుకు కారణమైన ఆక్సిడేటివ్ స్ట్రెస్‌తో పోరాడుతుందని వివరిస్తున్నారు. ఇంకా ఇందులోని ఆరోగ్యకరమైన పోషకాలు జీర్ణక్రియను మెరుగపరచడంలో సాయపడతాయని తెలిపారు.సుమారు 15 పిస్తాలను ఉదయాన్నే తినాలని చెబుతున్నారు. అయితే, వీటిని వేయించకుండా, ఎలాంటి ఉప్పు లేకుండా తీసుకోవాలని సూచిస్తున్నారు. ఉప్పుతో తీసుకుంటే కిడ్నీ పనితీరుపై చెడు ప్రభావం చూపిస్తుందని తెలిపారు.

**బాదం :** బాదంలో జీర్ణక్రియను పెంచే, యూరిక్ యాసిడ్ లెవల్స్‌ను అదుపులో పెట్టే మెగ్నీషియం పోషకాలు ఉన్నాయని చెబుతున్నారు. ఇది శరీరంలోని యూరిక్ యాసిడ్‌ను బయటకు పంపడంతో పాటు కిడ్నీ పనితీరును పెంచుతుందని వివరిస్తున్నారు.5-6 బాదంను రాత్రి పూట నీటిలో నానబెట్టి ఉదయాన్నే వాటి పొట్టును తీసి ఖాళీ కడుపుతో తినాలని చెబుతున్నారు. అలా తినలేకపోతే మిక్సీ పట్టి పాలల్లో లేదా ఓట్ మీల్‌లో కలిపి తాగాలని అంటున్నారు.

**జీడిపప్పు :** మెగ్నీషియంతో పాటు హెల్దీ ఫ్యాట్ లభించే అద్భుతమైన పదార్థాల్లో జీడిపప్పు ఒకటి. ఇవి వాపును తగ్గించడంతో పాటు జీర్ణక్రియను పెంచడంలో సహాయ పడతాయని నిపుణులు వెల్లడిస్తున్నారు. ఇందులో ప్యూరిన్స్ తక్కువగా ఉండడం వల్ల యూరిక్ యాసిడ్ అదుపులో ఉంటుందని వివరిస్తున్నారు. ఉదయాన్నే 4-5 జీడిపప్పులను ఎలాంటి ఉప్పు లేకుండానే తినాలని చెబుతున్నారు. వీలైతే ఇతర నట్స్‌తో తీసుకుంటే సమతుల పోషకాలు అందుతాయని తెలిపారు.

**డేట్స్ (ఖర్జూర) :** ఇందులో ఫైబర్, పొటాషియం లాంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి రెండూ యూరిక్ యాసిడ్‌ను బయటకు పంపడంతో పాటు కిడ్నీ పనితీరును మెరుగుపరుస్తాయని అంటున్నారు. ఇంకా సహజంగానే శక్తిని పెంచేలా చేస్తుందని వివరిస్తున్నారు.ఉదయాన్నే 1-2 డేట్స్ నేరుగానే తినాలని లేదా స్మూతీలు, సలాడ్‌లో కలిపి తీసుకోవచ్చని చెబుతున్నారు.


**బ్రెజిల్ నట్స్ :** ఇందులో వాపును తగ్గించే యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉన్న సెలీనియం పుష్కలంగా ఉంటుందని తెలిపారు. ఇంకా ఇది యూరిక్ యాసిడ్?ను బయటకు పంపి కిడ్నీలు ఆరోగ్యంగా ఉండేలా చేస్తుందని వివరిస్తున్నారు.రోజూ 1-2 బ్రెజిల్ నట్స్ తినాలని.. అతిగా తింటే సెలీనియం శరీరానికి హానికరమని అంటున్నారు. ఉదయాన్నే నేరుగా లేకపోతే గ్రైండ్ చేసి తీసుకోవచ్చని చెబుతున్నారు.ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# షుగర్ పేషెంట్లు ఈ 6 పండ్లను అసలు తినకూడదట!

**గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువుంటే షుగర్ లెవల్స్ పెరుగుతాయట!**

**ఇవి ఎక్కువగా ఉండే పండ్లు**

ప్రతి రోజు పండ్లను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు చెబుతుంటారు. కానీ, మధుమేహంతో బాధపడే వారు మాత్రం పండ్లు తినాలంటే భయపడుతుంటారు. పండ్లలో చక్కెరస్థాయి ఎక్కువగా ఉంటుందని.. వాటిని తింటే రక్తంలో షుగర్ స్థాయిలు పెరుగుతాయని భయపడుతుంటారు. ముఖ్యంగా కొన్ని పండ్లను తీసుకుంటే మాత్రం చక్కెర స్థాయిలు పెరుగుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. 2002లో అనే అధ్యయనంలోనూ ఈ విషయం తేలింది. ఈ నేపథ్యంలోనే ఆ పండ్లు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.



మనం రోజూ తీసుకునే ఆహారంలో ఉండే కార్బోహైడ్రేట్స్ వల్ల రక్తంలోని చక్కెర స్థాయిలు పెరుగుతుంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇలా రక్తంలో చక్కెర స్థాయి ఎంత మేర పెరుగుతుందో తెలిపే కొలమానాన్నే గ్లైసెమిక్ ఇండెక్స్ అంటుంటారు. తీసుకునే ఆహారంలో చక్కెర స్థాయి 55కు మించకుండా ఉండే తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ అని, 56-69 మధ్య ఉంటే మధ్యస్థ, 70కి మించి ఉంటే అధిక గ్లైసెమిక్ ఇండెక్స్‌గా విభజిస్తుంటారు. అయితే, మధుమేహం ఉన్నవారు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న పండ్లను తినాలని నిపుణులు సూచిస్తున్నారు. మధ్యస్థ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న పండ్లను తక్కువగా తింటే మంచిదని సలహా ఇస్తున్నారు. (రిపోర్ట్ కోసం ఇక్కడ క్లిక్ చేయండి)

**పుచ్చకాయ :** వేసవిలో వచ్చే పుచ్చకాయలో అనేక పోషకాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. కానీ ఇందులో 72-80 వరకు గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుందని.. ఫలితంగా ఎక్కువ షుగర్ స్థాయిలు ఉంటాయని తెలిపారు. అందుకే దీనిని వీలైనంత తక్కువగా తీసుకోవాలని సూచిస్తున్నారు.

**అరటి:** సీజన్?తో సంబంధం లేకుండా ఉండే అరటిలో పండిన శాతం ఆధారంగా గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుందని వెల్లడిస్తున్నారు. అరటి కాయలో 42-62 వరకు ఉంటుందని.. పండిన తర్వాత ఇంకా ఎక్కువగానే ఉంటుందని వివరిస్తున్నారు. అందుకే వీటిని తక్కువగా తినాలని సూచిస్తున్నారు.

**పైనాపిల్:** ఇందులో సహజసిద్ధమైన చక్కెరలు ఎక్కువగా ఉంటాయని నిపుణులు అంటున్నారు. ఫలితంగా ఇది తిన్న వెంటనే రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయని వెల్లడిస్తున్నారు. అందుకే తక్కువ మోతాదులో తినాలని సూచిస్తున్నారు.

**మామిడికాయ:** వేసవిలో మాత్రమే లభించే మామిడికాయ అంటే చాలా మందికి ఎంతో ఇష్టం ఉంటుంది. దీంతో ఎక్కువగా తింటుంటారు. ఇందులో 51-60 గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుందని, ఫ్రక్టోజ్, సూక్రోజ్ శాతం సైతం అధికంగా ఉంటుందని చెబుతున్నారు. చక్కెర స్థాయిలు పెరగకుండా ఉండాలంటే దీనిని తక్కువగా తీసుకోవాలని సూచిస్తున్నారు.

**ద్రాక్ష:** ఇందులో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగానే ఉంటుందని.. కానీ చిన్నగా ఉండడం వల్ల ఎక్కువగా తీసుకుంటామని అంటున్నారు. ఫలితంగా చక్కెర స్థాయిలు పెరుగుతాయని చెబుతు న్నారు. అందుకే వీలైనంత తక్కువగా ద్రాక్షను తినాలని సూచిస్తున్నారు.

**చెర్రీలు:** చెర్రీల్లో గ్లైసెమిక్ ఇండెక్స్ స్థాయిలు రకరకాలుగా ఉంటాయని నిపుణులు అంటున్నారు. వీలైనంత తక్కువగా తినాలని సూచిస్తున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచ నలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# ఇవి తింటే స్ట్రోక్ వచ్చే ఛాన్స్ తక్కువట





మీకు 30 ఏళ్లు దాటాయా? అయితే మీరు తినే ఆహారంలో ఈ పదార్థాలు చేర్చుకుంటే మంచిదట! వీటిని మీ డైట్?లో జతచేసుకోవడం వల్ల స్ట్రోక్ వచ్చే అవకాశాలు తక్కువని నిపుణులు చెబుతున్నారు. మన జీర్ణవ్యవస్థకు మెదడు ఆరోగ్యానికి మధ్య సంబంధం ఉందని 18వ శతాబ్దంలోనే శాస్త్రవేత్తలు కనిపెట్టారు. ఈ నేపథ్యంలోనే వాటిపైన మరింత అధ్యయనం చేశారు. ఇందులో భాగంగా జీర్ణవ్యవస్థలోని సూక్ష్మజీవులు, మంచి బ్యాక్టీరియా.. మెదడు ఆరోగ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో పరిశీలించారు. ఇందులో శరీరంలోని రెండు ప్రధాన భాగాలైన జీర్ణవాహిక, కేంద్ర నాడీ వ్యవస్థ మధ్య పరస్పర కమ్యూనికేషన్ జరిగినట్లు తేల్చారు. ప్రోబయాటిక్స్ గుణాలున్న ఆహారం తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉండి మెదడును రక్షిస్తుందని వెల్లడించారు.మరోవైపు జీర్ణవ్యవస్థలోని సూక్ష్మజీవులు, మంచి బ్యాక్టీరియా సంఖ్య పెరగడం వల్ల దీర్ఘకాలంలో స్ట్రోక్ వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నట్లు తేల్చారు. 2025లో అనే అధ్యయనంలో తేలింది. ఈ నేపథ్యంలోనే జీర్ణవ్యవస్థ, మెదడు మధ్య ఉన్న సంబంధంపై చైనాకు చెందిన ఫుడాన్ యూనివర్సిటీ పరిశోధకులు అధ్యయనం చేశారు. నేషనల్ హెల్త్ అండ్ న్యూట్రిషన్ ఎగ్జామినేష్ సర్వేలోని డేటాను సేకరించి పరిశీలించారు. ఇందులో 20ఏళ్లు దాటిన వివిధ ప్రాంతాలు, వివిధ ఆహారపు అలవాట్లు ఉన్న 48,677 మంది వివరాలు సేకరించారు. వీరికి జీర్ణవ్యవస్థ ఆరోగ్యాన్ని పెంచే అవకాడోలు, బ్రకోలీ, కాఫీ, శనగలు, క్రాన్?బెర్రీలు, డెయిరీ పదార్థాలు, సోయా, తృణధాన్యాలు ఆధారంగా ఎక్కువ స్కోర్లు ఇచ్చారు. దీంతో పాటు ప్రాసెస్ చేసిన ఆహారం, మాంసం తీసుకున్నవారికి తక్కువ స్కోర్లు ఇచ్చి విభజించారు. ఇందులో 20-29 ఏళ్ల మధ్య ఉన్నవారిలో ఎలాంటి మార్పులను గమనించలేదని పరిశోధకులు వెల్లడించారు. అదే 30 ఏళ్లు దాటినవారిలో జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటే.. స్ట్రోక్ వచ్చే అవకాశం తగ్గినట్లు కనిపెట్టారు. ముఖ్యంగా ఆకుకూరలు, వివిధ రకాల పోషకాలు ఉన్న ఆహారం తినేవారిలో స్ట్రోక్ లాంటి దీర్ఘకాలిక వ్యాధులు, ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం తక్కువని తెలిపారు.మరోవైపు జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా లేకపోవడం వల్ల స్ట్రోక్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని 2022లో అధ్యయనంలో తేలింది. జీర్ణవ్యవస్థలోని సూక్ష్మజీవుల సమతుల్యంగా లేకపోవడం వల్ల హైపర్ టెన్షన్, డయాబెటిస్, ఊబకాయం, జీర్ణక్రియ సమస్యలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఇవన్నీ దీర్ఘకాలంలో స్ట్రోక్?కు దారితీసే ప్రమాదం ఉందని వివరించారు. అధిక రక్తపోటు, అధిక చక్కెర స్థాయిల, జీర్ణక్రియ సమస్యల వల్ల మెదడులో రక్తం గడ్డకట్టే అవకాశం ఉంటుందని వెల్లడించారు.

# రోజూ ఇవి వాడితే కిడ్నీలు ఫెయిల్ అయ్యే ఛాన్స్

**పెయిన్ కిల్లర్స్ అతిగా వాడడం వల్ల కిడ్నీ ఫెయిల్**

**కిడ్నీలు దెబ్బతినకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలివే**



మన శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవాల్లో మూత్రపిండాలు ఒకటి. ఆహారం జీర్ణమయ్యే సమయంలో ఏర్పడే మలినాలు, శరీరంలో జరిగే జీవక్రియలో ఏర్పడే వ్యర్థ పదార్థాలను ఎప్పటికప్పుడూ తొలగించి ఆరోగ్యంగా ఉండేలా కిడ్నీలు సాయంచేస్తాయి. అయితే, ఇటీవల కాలంలో అనేక కారణాల వల్ల చాలా మంది కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. దీనికి కారణం సరైన ఆహారం తీసుకోకపోవడం, అధిక రక్తపోటు అని చాలా మంది అనుకుంటారు. కానీ, రోజూవారీ జీవితంలో ఉపయోగించే కొన్ని వస్తువుల వల్ల కూడా మన మూత్ర పిండాలు దెబ్బతింటాయని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.ఫెయిర్ నెస్ క్రీమలు: చాలా మంది ఉపయోగించే ఫెయిర్ నెస్ క్రీముల వల్ల కిడ్నీలు దెబ్బతింటాయని నిపుణులు అంటున్నారు. ఇందులో మెలనిన్ ఉత్పత్తిని అడ్డుకునేందుకు వాడే హానికారక మెర్క్యురీ అధికంగా ఉంటుందని.. దీనిని చర్మం గ్రహించడం వల్ల శరీరంలోకి చేరి కిడ్నీలు చెడిపోయే ప్రమాదం ఉందని వెల్లడించారు. దీర్ఘకాలం పాటు మెర్క్యురీతో కూడిన సౌందర్య ఉత్పత్తులను వాడడం వల్ల కిడ్నీ ఫెయిల్ అయ్యే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. అందుకోసమే ఇలాంటి ఉత్పత్తులు కొనేముందు అందులోని పదార్థాలను చూడాలని.. అవసరమైతే డెర్మటాలజిస్ట్‌ను సంప్రదించాలని సూచించారు.

**హెర్బల్ సప్లిమెంట్లు :** హెర్బల్ సప్లిమెంట్లను ఫార్మా మందులకు ప్రత్యామ్నాయంగా భావిస్తుంటారు చాలా మంది. అయితే, వీటిపై నేచురల్, హెర్బల్ అని పెట్టినా సరే.. సరిగ్గా పరీక్షించకపోవడం వల్ల కొన్ని ఉత్పత్తుల్లో హానికారక రసాయనాలు కలిపే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఆర్సనిక్, లెడ్, మెర్క్యురీ వంటి విషపూరిత పదార్థాలను వాడడం వల్ల అవి శరీరంలో పేరుకుపోయి కిడ్నీలను దెబ్బతీస్తాయని తెలిపారు. అందుకే హెర్బల్ ఉత్పత్తులను వాడే ముందు డాక్టర్లను సంప్రదించాలని.. మంచి పేరున్న బ్రాండ్ ఉత్పత్తులను వాడాలని సూచిస్తున్నారు.

**పెయిన్ కిల్లర్స్ :** మనలో చాలా మంది తల, కండరాల నొప్పులు లేదా ఇతర ఇబ్బందులు ఎదురైనప్పుడు నేరుగా షాపునకు వెళ్లి పెయిన్ కిల్లర్స్ తీసుకుంటారు. అయితే, ఈ మందులు స్వల్పకాలం నొప్పిని తగ్గించినా.. దీర్ఘకాలంలో అనేక ఇబ్బందులను తెస్తాయని నిపుణులు వెల్లడించారు. వీటిని ఎక్కువగా తీసుకోవడం వల్ల కిడ్నీలు దెబ్బతినే ప్రమాదం ఉందని వివరిస్తున్నారు. వీటిని తరచూగా తీసుకోవడం వల్ల కిడ్నీలకు రక్త సరఫరాను తగ్గి ఫలితంగా కిడ్నీలు ఫెయిల్ అయ్యే అవకాశం ఉందని తెలిపారు.

**గ్రీన్ టీ :** ప్రపంచంలోనే ఆరోగ్యకరమైన పానీయాల్లో గ్రీన్ టీకి ప్రత్యేక స్థానం ఉంటుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్ల వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు అంటుంటారు. కానీ, గ్రీన్ టీని ఎక్కువగా తాగడం వల్ల (రోజుకు అర లీటర్ కంటే ఎక్కువ) కిడ్నీలు ఫెయిల్ అవుతాయని మీకు తెలుసా? ఇందులో ఉండే ఆక్సలెట్స్.. క్యాల్షియంతో కలిసి కిడ్నీలో రాళ్లు ఏర్పడేలా చేస్తాయని వెల్లడించారు. అలా అని మొత్తంగా గ్రీన్ టీని మానేయాల్సిన అవసరం లేదని.. కానీ ఎక్కువ మోతాదులో తీసుకోకూడదని సూచిస్తున్నారు. మీకు ఇప్పటికే కిడ్నీలో రాళ్లు సమస్య ఉంటే తక్కువ మోతాదులో తాగాలని సలహా ఇస్తున్నారు.

**ప్రొటీన్ సప్లిమెంట్లు :** పోషకాహార లోపం ముఖ్యంగా జిమ్‌కు వెళ్లేవారు వ్యాయామంలో భాగంగా ప్రొటీన్ సప్లిమెంట్లను తీసుకుంటారు. కండరాలు పెరగడానికి చాలా మంది పౌడర్లు, షేక్స్ తీసుకుంటారు. అయితే, వీటిని అతిగా తీసుకోవడం వల్ల కిడ్నీలపై తీవ్ర ప్రభావం పడుతుందని నిపుణులు అంటున్నారు. మనం తీసుకునే ప్రొటీన్లను ఫిల్టర్ చేసే బాధ్యత కిడ్నీలపై ఉంటుంది. ఈ క్రమంలోనే ప్రొటీన్లు ఎక్కువగా తీసుకోవడం వల్ల వాటిని ఫిల్టర్ చేయలేక కిడ్నీపై ఒత్తిడి పెరిగి సమస్యలు వస్తాయని వివరించారు. అందుకే వీటిని మరీ ఎక్కువగా కాకుండా.. తగిన మోతాదులో తీసుకోవాలని అవసరమైతే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు.హెయిర్



స్ట్రెయిటెనింగ్ ఉత్పత్తులు: కొంతమంది తరచూగా హెయిర్ స్ట్రెయిటెనింగ్ చేసుంకుంటారు. ఇందుకోసం మార్కెట్లో దొరికే కొన్ని ఉత్పత్తులను వాడుతుంటారు. అయితే, ఇందులో ఉండే గ్లైయాక్లాలిక్ యాసిడ్ చర్మం ద్వారా శరీరంలోకి చేరి కిడ్నీలను దెబ్బ తీస్తాయని వెల్లడిస్తున్నారు.

# కృష్ణా జలాలు.. నిజానిజాలు !



ఇటీవలి కాలంలో కృష్ణా జలాల పంపిణీపై '2015, జూన్‌లో జరిగిన ఒప్పందం చేసుకోవడం ద్వారా కృష్ణా జలాల్లో కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణకు శాశ్వతంగా నష్టం కలుగజేసింది. తెలంగాణ వాటాను 299 టీఎంసీలకు పరిమితం చేసి 512 టీఎంసీల నీటిని ఆంధ్రాకు అప్పజెప్పింది' అని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యతిరేకులు దుష్ప్రచారం చేస్తున్నారు. అందుకు వారు 2015, జూన్ 18, 19 తేదీల్లో జరిగిన అంతర్రాష్ట్ర సమావేశపు మినిట్స్‌ను సాక్ష్యంగా చూపిస్తున్నారు. ఆ మినిట్స్‌లో రాసుకున్న అంశాలను పూర్తిగా చదవకుండానే, చదివినా కుట్రపూరితంగా, ఉద్దేశపూరితంగానే అబద్ధాలను ప్రచారం చేస్తున్నారనుకోవాలి. వారు చూపిస్తున్న సమావేశపు మినిట్సే ఆ అబద్ధాలకు సాక్ష్యం.ఆ మినిట్స్‌ను దగ్గరుండి రాయించింది నాటి కేసీఆర్ ప్రభుత్వంలో సాగునీటి సలహాదారులుగా పనిచేసిన దివంగత ఆర్.విద్యాసాగర్‌రావు. తెలంగాణ సాధన ఉద్యమంలో నీళ్లల్లో నిప్పులు రగిలించినవాడు ఆర్.విద్యాసాగర్‌రావు. ఉమ్మడి రాష్ట్రంలో సాగునీటి రంగంలో జరిగిన అన్యాయాలను, వివక్షను ప్రజలకు పూసగుచ్చినట్లు తన ఉపన్యాసాల్లో వివరించాడు. పత్రికల్లో వందలాది వ్యాసాలను రాసి నీటి సంగతులు ప్రజలకు తెలియపరిచాడు. ఆ వ్యాసాలను 'నీళ్లు-నిజాలు' పేరుతో రెండు సంకలనాలుగా ప్రచురించి ప్రజలను చైతన్య పరిచాడు. అలాంటి నిబద్ధ, నిష్కళంక ఉద్యమకారుడు కృష్ణా జలాల పంపిణీలో తెలంగాణకు అన్యాయం చేస్తాడని ఊహించడానికే కంపరంగా ఉన్నది.కృష్ణా జలాల పునః పంపిణీ కోసం 2002 నుంచే పోరాటం చేసిన ఉద్యమ నాయకుడు కేసీఆర్ కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరిగితే ఒప్పుకుంటారా? ఆ సమావేశానికి ఢిల్లీ వెళ్లే ముందు ఆనాటి సీఎం కేసీఆర్‌తో సమీక్షా సమావేశం జరిగింది. అందులో రాష్ట్ర వైఖరిని చర్చించాం. అప్పటికే ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 ప్రకా రం కృష్ణా నది యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) ఏర్పాటైంది. 2015-16 వాటర్ ఇయర్‌కు నీటి పంపిణీ చేయవలసిన బాధ్యత కృష్ణా బోర్డుదే. అదే విభజన చట్టం ప్రకారం కేంద్ర ప్రభుత్వం 2014, మే 15న గజిట్ నోటిఫికేషన్ జారీచేసి బ్రిజేష్ కుమార్ (కెడబ్ల్యూడీటీ-2) ట్రిబ్యునల్‌కు రెండేండ్ల పాటు పదవీ కాలాన్ని పొడిగించింది. 2014, జూన్ నుంచే ట్రిబ్యునల్ విచారణను ప్రారంభించింది. ట్రిబ్యునల్ ముందు హాజరు కావాలని తెలంగాణ సహా 4 రాష్ట్రాలకు 2014, జూన్ 20న నోటీసులూ జారీ చేసింది. దీంతో రెండేండ్లలో తీర్పును వెలువరించే అవకాశం ఉన్నదనే ఆశాభావం అందరిలో కలిగింది.ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో జలయజ్ఞం కింద ప్రారంభించిన కృష్ణా బేసిన్ ప్రాజెక్టులైన కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్ ఎత్తిపోతల ప్రాజెక్టులు ఇంకా నీటిని వినియోగించుకునే దశకు రాలేదు. అనేక సమస్యల కారణంగా అవి పెండింగ్ ప్రాజెక్టులుగానే మిగిలిపోయాయి. తెలంగాణ ఏర్పాటు కాగానే కరువుకు, వలసలకు, రైతుల ఆత్మహత్యలకు నిలయంగా మారిన మహబూబ్‌నగర్ జిల్లా ప్రాజెక్టులను పూర్తిచేయడానికి కేసీఆర్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యాన్నిచ్చింది. భూ సేకరణ చేసింది. అటవీ సంబంధిత, రైల్వే, రోడ్డు క్రాసింగ్ సమస్యలను పరిష్కరించింది. 2015 నాటికి ఆ ప్రాజెక్టుల పనులు ఇంకా పురోగతిలో ఉన్నాయి.పైన వివరించిన కారణాల రీత్యా 2015 జూన్ 18, 19 తేదీల్లో రెండు రోజుల పాటు జరిగిన అంతర్రాష్ట్ర సమావేశంలో సాగునీటి సలహాదారుగా తెలంగాణ బృందానికి నాయకత్వం వహించి, కృష్ణా జలాల నీటి పంపిణీపై ఒక ఏడాది కోసం తాత్కాలిక వెసులుబాటు (%ఔశీతీఎఱఅస్త్ర ాతీతీఅస్త్రవఎవత్%) ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఆ మినిట్స్‌లో తెలంగాణ ప్రయోజనాలకు ఎటువంటి భంగం కలగకుండా ఆర్.విద్యాసాగర్ రావు చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. మొదటి పేజీలో రెండుసార్లు, చివరి పేజీలో రెండు సార్లు ఒక ఏడాది కోసమే ఈ ఒప్పందం అని, ఈ ఒప్పందం ట్రిబ్యునల్, కోర్టులు, ఇతర చట్టబద్ధ సంస్థల ముందు రాష్ట్రాల నీటి హక్కులపై ఏ రకమైన ప్రభావాన్ని చూపజాలదని నొక్కిచెప్పారు.2018 నాటికి పైన పేర్కొన్న మహబూబ్‌నగర్ ప్రాజెక్టులు.. కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్ ఎత్తిపోతలు బీఆర్ఎస్ ప్రభుత్వం పెట్టిన ప్రత్యేక శ్రద్ధ వల్ల పూర్తయి పాక్షికంగా నీటిని వినియోగించుకునే దశకు చేరుకున్నాయి. ఆర్‌డీఎస్ కాలువకు కింద ఉన్న 58 వేల ఎకరాల స్థిరీకరణకు తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం కూడా 11 నెలల్లో పూర్తి చేయించింది. కాబట్టి, ఒక ఏడాది కోసం చేసుకున్న ఒప్పందాన్ని వదిలేసి ట్రిబ్యునల్ తీర్పు వచ్చేవరకు కృష్ణా జలాల్లో 50 శాతం నీటిని వినియోగించుకోవడానికి అనుమతినివ్వాలని కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖకు, కృష్ణా యాజమాన్య బోర్డుకు నిరంతరం నివేదిస్తూనే ఉన్నది తెలంగాణ ప్రభుత్వం. 2018, ఫిబ్రవరి 15న రాసిన లేఖతో మొదలైన 50 శాతం నీటి పోరాటం 2023 దాకా కొనసాగింది.ఏటా జరిగే కృష్ణా బోర్డు సమావేశాల్లో మన ప్రతినిధులు ఈ అంశంపై గట్టిగా వాదించారు. అయితే బోర్డు చైర్మన్ తన విచక్షణాధికారాలను వినియోగించి 34(తె): 66 (ఆం) నిష్పత్తిని కొనసాగించేవారు. చైర్మన్ ఈ విచక్షణాధికారాన్ని ప్రశ్నిస్తూ అనేకసార్లు కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖకు కూడా లేఖలు రాశారు. కేంద్రం ఈ విషయంలో తీసుకున్న చర్యలు శూన్యం. 2021లో జరిగిన కృష్ణా బోర్డు 14వ సమావేశంలో, 2022లో జరిగిన 16వ సమావేశంలో ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రజత్ కుమార్ కృష్ణా బేసిన్ ప్యారామీటర్లను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ కృష్ణా జలాల్లో 70.80 శాతం వాటా పొందడానికి అర్హత ఉన్నదని గట్టిగా వాదించారు. కృష్ణా బేసిన్‌లో ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టుకు (ఎస్ఎల్‌బీసీ)కి 40 టీఎంసీలు, కల్వకుర్తి ప్రాజెక్టుకు 40 టీఎంసీలు, నెట్టెంపాడుకు 25 టీఎంసీలు మొత్తం 105 టీఎంసీలు వినియోగం కోసం అవసరమని, ఈ నీటిని వాడుకోవడానికి అనుమతించాలని పట్టుబట్టారు.ట్రిబ్యునల్ తీర్పు వచ్చేదాకా 811 టీఎంసీలలో 405.5 టీఎంసీలను తెలంగాణ వాడుకుంటుందని బోర్డు చైర్మన్‌కు నివేదించారు. 2023లో జరిగిన బోర్డు 17వ సమావేశంలో కూడా 50 శాతం నీటి వాటా కోసం గట్టిగా వాదించడమే కాదు, బోర్డు చైర్మన్ తన విచక్షణాధికారంతో నీటి పంపిణీ నిష్పత్తిని నిర్ధారించడాన్ని తెలంగా ణ ప్రతినిధులు అడ్డుకున్నారు. ఈ రకంగా 50 శాతం తాత్కాలిక నీటి వాటా కోసం పోరాటం కేసీఆర్ ప్రభుత్వంలో కొనసాగింది.అదే సమయంలో నాటి కేసీఆర్ ప్రభుత్వం అంతర్రాష్ట్ర నదీజలాల వివాదాల పరిష్కార చట్టం-1956, సెక్షన్ 3 ప్రకారం.. కృష్ణా ట్రిబ్యునల్ వేయమని కేంద్రాన్ని నిరంతరం కోరింది. సాగునీటి మంత్రిగా హరీశ్‌రావు కేంద్ర జల వనరుల మంత్రులకు, ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రధాని మోదీకి వ్యక్తిగతంగా లేఖలు కూడా రాశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన నెల రోజులకే సెక్షన్ 3 కింద కృష్ణా జలాల పునఃపంపిణీ అంశాన్ని కృష్ణా ట్రిబ్యునల్‌కు నివేదించాలని కోరింది. 2016లో జరిగిన మొదటి అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో కూడా ఈ అంశంపై కేసీఆర్ గట్టిగా వాదించారు. ట్రిబ్యునల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ఆనాటి కేంద్ర జల వనరుల మంత్రి ఉమాభారతి హామీ ఇచ్చారు. ఆమె ఈ అంశంలో చిత్తశుద్ధితోనే వ్యవహరించారు. కానీ, ఆమె ప్రయత్నాలను కొన్ని దుష్టశక్తులు అడ్డుకున్నాయి. తెలంగాణ రాష్ట్రం లేఖ రాసి ఒకటిన్నరేండ్లు గడిచినా కేంద్రంలో చలనం రాలేదు. న్యాయం కోసం తెలంగాణ ప్రభుత్వం సుప్రీంను ఆశ్రయించింది. సుప్రీంలో కేసు ఉన్నప్పటికీ కేంద్రంతో ఈ అంశంపై నిరంతరం సంప్రదింపులు జరిపింది.విభజన చట్టం సెక్షన్ 89 ప్రకారం%ొా% బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ విచారణ జరుపుతుండగా మళ్లీ ఈ సెక్షన్ 3 కింద ట్రిబ్యునల్ వేయమని ఎందుకు కోరుతున్నారని మేధావులకు సహా చాలామందికి అర్థం కాలేదు. సెక్షన్ 3 కిందనే విచారణ జరగాలని కేసీఆర్ ప్రభుత్వం కోరుకోవడానికి కారణం ఉన్నది. విభజన చట్టం సెక్షన్ 89లో కృష్ణా జలాల పునః పంపిణీ ప్రస్తావన లేదు. ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపులు చేయమని మాత్రమే అందులో ప్రస్తావించింది.ఇది చట్టం రూపొందించినప్పుడు జరిగిన తప్పిదం. అందులోనే సెక్షన్ 3 కింద పునఃపంపిణీ అంశాన్ని చేర్చి ఉంటే ఈపాటికి తెలంగాణ న్యాయమైన వాటా పొంది ఉండేది. చట్టం రూపకర్తలు ఆంధ్రా అనుకూల చట్టాన్ని తయారుచేశా రు. విభజన చట్టంలో ఇలాంటి అనేక తప్పిదాలు జరిగిన సంగతి ఉద్యమకారులు గుర్తించి సవరణ చేయమని కోరారు. మీకు చట్టం ఆమోదం కావాలో, సవరణలు కావాలో తేల్చుకోండని కేం ద్ర ప్రభుత్వ పెద్దలు బెదిరిస్తే ఇక తప్పనిసరి పరిస్థితుల్లో సవరణలకు పట్టుబట్టకుండా తప్పులతో నే చట్టం ఆమోదానికి సమ్మతించవలసి వచ్చింది.సెక్షన్ 89 కింద విచారణ వల్ల తెలంగాణకు న్యాయం జరగదన్న స్పృహ కేసీఆర్‌కు ఉన్నది. ట్రిబ్యునల్ కూడా సెక్షన్ 89 కింద తమకు కృష్ణా జలాల పునః పంపిణీకి అవకాశం లేదని, పునః పంపిణీ అనే అంశం తమ విచారణ పరిధిలో లేదని రెండుసార్లు రాత పూర్వకంగా తమ తీర్పుల్లో పేర్కొన్నది. ఇవే అభిప్రాయాలను విచారణ సందర్భంగా అనేకసార్లు వెల్లడించింది. కాబట్టే సెక్షన్ 3 కింద జరిగే విచారణ ద్వారానే రెండు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పునఃపంపిణీ న్యాయబద్ధంగా జరుగుతుందని భావించి నిరంతరం పోరాడారు.2020, అక్టోబర్‌లో జరిగిన 2వ అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో కేసీఆర్ ఈ అంశంపై పదే పదే పట్టుబడితే నాటి కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్రసింగ్ షెఖావత్ ట్రిబ్యునల్ వేయడానికి అంగీకరించారు. అయితే, అందుకు మెలికలు పెట్టారు. ఒకటి, తెలంగాణ ప్రభుత్వం సుప్రీంలో వేసిన కేసును వాపస్ తీసుకోవాలి. రెండు, సెక్షన్ 3 రిఫరెన్సెస్ కొత్త ట్రిబ్యునల్‌కు నివేదించాలా, లేదా సెక్షన్ 89 కింద విచారణ జరుపుతున్న ప్రస్తుత బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌కు నివేదించాలా అన్న అంశంపై కేంద్ర న్యాయశాఖ అభిప్రాయం తీసుకుంటామని, ఆ తర్వాతే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇవన్నీ మినిట్స్‌లో నమోదయ్యాయి. కేంద్ర మంత్రి హామీని పురస్కరించుకొని సుప్రీంలో కేసు వాపస్ తీసుకొమ్మని కేసీఆర్ అధికారులను ఆదేశించారు.సుప్రీంకోర్టు 2021 అక్టోబర్‌లో కేసు వాపస్ తీసుకోవడానికి తెలంగాణ రాష్ట్రాన్ని అనుమతించింది. ఇది జరిగి రెండేండ్లు గడిచిన తర్వాత అసెంబ్లీ ఎన్నికలకు ముందు 2023, అక్టోబర్‌లో సెక్షన్ 3 కింద అదనపు రెఫరెన్సెస్‌ను బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌కు నివేదించింది. దీంతో కృష్ణా ట్రిబ్యునల్ కోసం కేసీఆర్ ప్రభుత్వం చేసిన పదేండ్ల పోరాటం ఫలించింది. కేంద్రం చేసిన ఈ రిఫరెన్సెస్‌ను వ్యతిరేకిస్తూ ఏపీ ప్రభుత్వం సుప్రీంలో కేసు వేసింది. ఈ కేసు విచారణ ఇంకా జరుగుతున్నది. అయితే, ఏపీ కోరిన స్టేను మాత్రం మంజూరు చేయకపోవడం తెలంగాణకు ఒక ఊరట. ఇటీవల ట్రిబ్యునల్ కూడా సెక్షన్ 3 కిందనే తొలుత విచారణ చేస్తామని ప్రకటించడం మరొక ఊరట.ఇక్కడ ప్రజలు, మేధావులు, బుద్ధిజీవులు రాజకీయాలకతీతంగా ఆలోచించవలసిన అంశం ఏమంటే%ొా% కేసీఆర్ ప్రభుత్వం చేసిన నిరంతర కృషి, పోరాట ఫలితమే సెక్షన్ 3 రిఫరెన్సులు. ఇది విస్మరించరాని సత్యం. కేసీఆర్ ప్రభుత్వం ట్రిబ్యునల్ ముందు ఉంచిన డిమాండ్ 575 టీఎంసీలను సాధించడం ఎట్లా? అన్నదే ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం ముందు, తెలంగాణ సమాజం ముందున్న అసలైన సవాలు. ఇందులో రాజకీయాలకు తావులేదు. తెలంగాణ ప్రయోజనాలే ముఖ్యం.కనీసం ఈ అంశంలోనైనా రాజకీయ విమర్శలు మాని ఏకోన్ముఖంగా ముందుకుసాగడమే మనందరి లక్ష్యం కావాలి. ఈ రోజు అధికారంలో ఉండే మనుషులు, పార్టీలు రేపు అధికారంలో ఉండకపోవచ్చు. కానీ, ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా కొనసాగే నిరంతర వ్యవస్థ. ఈ అవగాహనతో, ఈ కీలక సమయంలో గత కేసీఆర్ ప్రభుత్వంపై రాజకీయ విమర్శలు మాని కృష్ణా ట్రిబ్యునల్ ముందు వాదించడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి. అందరినీ కలుపుకుపోవాలి. ఈ విషయంలో ప్రభుత్వానికి సహకరించడానికి ప్రతీ ఒక్కరూ సిద్ధంగానే ఉంటారు. ట్రిబ్యునల్‌లో న్యాయమైన వాటా సాధించడమే లక్ష్యంగా ఏకోన్ముఖ కృషి తెలంగాణ సమాజం తరపున జరగాలి.నాటి కేసీఆర్ ప్రభుత్వం అంతర్రాష్ట్ర నదీజలాల వివాదాల పరిష్కార చట్టం-1956, సెక్షన్ 3 ప్రకారం.. కృష్ణా ట్రిబ్యునల్ వేయమని కేంద్రాన్ని నిరంతరం కోరింది. సాగునీటి మంత్రిగా హరీశ్‌రావు కేంద్ర జల వనరుల మంత్రులకు, ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రధాని మోదీకి వ్యక్తిగతంగా లేఖలు కూడా రాశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన నెల రోజులకే సెక్షన్ 3 కింద కృష్ణా జలాల పునఃపంపిణీ అంశాన్ని కృష్ణా ట్రిబ్యునల్‌కు నివేదించాలని కోరింది.

# తెలంగాణ చేనేత దుస్తుల్లో ప్రపంచ సుందరి పోటీదారులు ?

ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రపంచ సుందరి పోటీ 'మిస్ వరల్డ్' 72వ ఎడిషన్‌కు తెలంగాణ వేదిక కాబోతుంది. 2025లో ఈ వేడుకను తెలంగాణలో నిర్వహించనున్నట్టు నిర్వాహకులు ప్రకటించారు.ఈసారి మిస్ వరల్డ్ పోటీలను తెలంగాణలో నిర్వహించనున్నట్లు మిస్ వరల్డ్ లిమిటెడ్ సీఈవో, చైర్మన్ జూలియా మోర్లీ, తెలంగాణ ప్రభుత్వ పర్యటక, సాంస్కృతిక, వారసత్వ, యువ వ్యవహారాల శాఖ ముఖ్య కార్యదర్శి స్మితా సబర్వాల్‌తో కలిసి ప్రకటించారు.మే 4 నుంచి మే 31 వరకు 28 రోజుల పాటు సాగే ఈ కార్యక్రమం.. తెలంగాణలో వివిధ ప్రాంతాల్లో నిర్వహించనున్నారు.తెలంగాణ సాంస్కృతిక వారసత్వం, ఆధునికత ఉట్టిపడేలా ఈ కార్యక్రమం జరపనున్నట్లు ప్రభుత్వం, నిర్వాహకులు చెబుతున్నారు. మిస్ వరల్డ్‌కు చెందిన గ్రాండ్ ఫైనల్‌తో పాటు ప్రారంభ, ముగింపు వేడుకలకు హైదరాబాద్ వేదిక కానుంది." 72వ ప్రపంచ సుందరి వేడుకను గొప్ప సంస్కృతి, వినూత్నత, ఆతిథ్యానికి నెలవైన తెలంగాణలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది. తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం కావడం ద్వారా ఈ ప్రాంత అద్భుతమైన వారసత్వాన్ని, గతిశీల వృద్ధిని ప్రపంచ ప్రేక్షకుల ముందుకు తీసుకెళ్లేందుకు మాకు అవకాశం కల్పిస్తుంది. ఇది కేవలం ప్రపంచ సుందరి వేడుకను నిర్వహించడమే కాదు..కమ్యూనిటీల్లో సాధికారత తీసుకురావడం, వైవిధ్యాన్ని వేడుకగా చేయడం, 'బ్యూటీ విత్ పర్పస్' అనే ప్రామిస్ ద్వారా దీర్ఘకాలిక ప్రభావం చూపించే ప్రయత్నం కూడా." అని జూలియా మోర్లీ అన్నారు.

**అంతకుముందు వేడుకలూ భారత్‌లోనే..**

రాజధాని న్యూదిల్లీలో, ముంబయిలో 71వ ఎడిషన్ మిస్ వరల్డ్ పోటీలు జరిగాయి. 72వ ఎడిషన్ పోటీలను కూడా భారత్‌లోనే నిర్వహిస్తున్నారు.ముంబయిలో జరిగిన 71వ ఎడిషన్ 'మిస్ వరల్డ్' ఫైనల్ పోటీల్లో చెక్ రిపబ్లిక్‌కు చెందిన క్రిస్టినా పిస్కోవా విజేతగా నిలిచారు.ఆ ఎడిషన్‌లో భారత్ నుంచి పోటీల్లో పాల్గొన్న కన్నడ అమ్మాయి సిని శెట్టి టాప్-8లో నిలిచారు. అంతకుముందు 1996లో భారత్‌లో ఈ పోటీలు జరిగాయి.

**'ప్రధాన ఆకర్షణ చేనేత దుస్తులే.. '**

ఈసారి తెలంగాణలో జరగబోయే మిస్ వరల్డ్ పోటీల్లో ప్రధాన ఆకర్షణ చేనేత దుస్తులు. దేశ విదేశాల నుంచి అందాల పోటీలకు వచ్చే అమ్మాయిలంతా తెలంగాణ చేనేత వస్త్రాలు ధరించేలా ప్రణాళిక చేస్తోంది రాష్ట్ర ప్రభుత్వం.మిస్ వరల్డ్ పోటీల్లో అనేక థీమ్‌లు ఉంటాయి. అందులో భాగంగా ఒక థీమ్ తెలంగాణ చేనేత వస్త్రాలు ఉండేలా చూస్తామంటున్నారు అధికారులు."ఈ మిస్ వరల్డ్ పోటీలను ఉపయోగించుకుని చేనేత పరిశ్రమకు మేలు చేసేలా ఒక ప్రణాళిక వేస్తున్నాం. ఆ పోటీల్లో తెలంగాణ హ్యాండ్లూమ్ అనే థీమ్ కూడా పెడుతున్నాం. పోటీలో పాల్గొనే అమ్మాయిలంతా తెలంగాణ చేనేత వస్త్రాలు వేసుకుంటారు. ఇందుకోసం మేం స్థానిక, అంతర్జాతీయ డిజైనర్లను కూడా ఆహ్వానిస్తున్నాం. మోడ్రన్, ట్రెడిషనల్ కలిపి మిక్స్ అండ్ మ్యాచ్‌గా చేయబోతున్నాం." అని బీబీసీతో చెప్పారు తెలంగాణ టూరిజం శాఖ ముఖ్య కార్యదర్శి స్మితా సబర్వాల్.మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనే విదేశీ యువతులంతా ఇలా చేనేత దుస్తులు వేసుకుంటే అది భారతీయ చేనేత రంగానికి ప్రోత్సాహాన్నిస్తుందని అధికారులు భావిస్తున్నారు.పోచంపల్లి, గద్వాల, నారాయణపేట వంటి వస్త్రాలతో పోటీదార్లకు సరికొత్త డిజైన్ల దుస్తులను రూపొందించే అవకాశాలను ప్రభుత్వం పరిశీలిస్తోంది.మొత్తం ప్రపంచంలోని అన్ని దేశాల ప్రతినిధులూ పాల్గొనే పోటీ కాబట్టి, తెలంగాణ టూరిజం, ఉత్పత్తులు, పెట్టుబడి అవకాశాలు వీటన్నింటినీ అతిథులు ముందు ఉంచేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది."ఇది తెలంగాణ పర్యటక రంగానికి చాలా గొప్ప అవకాశం. చాలా పొటెన్షియల్ ఉన్న సందర్భం ఇది. అందుకే దీన్ని




అన్ని రకాలుగా ఉపయోగించుకుంటూ భాగస్వాములం అవుతున్నాం. తెలంగాణ ఆహారం, ఆతిథ్యం, పర్యటక ప్రాంతాలు, చారిత్రక ప్రాంతాలు, చేనేత, పెట్టుబడులు.. ఇలా అన్ని రంగాల్లో తెలంగాణను ముందు పెట్టడానికి ఈ వేడుకను ఒక అవకాశంగా తీసుకుంటాం." అని బీబీసీతో చెప్పారు స్మితా సబర్వాల్.పోటీదార్లను రామప్ప వంటి స్థలాలు, ఇతర పర్యటక ప్రాంతాలకు తీసుకెళ్లే ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తోంది.

**'బ్యూటీ విత్ పర్పస్' అనే లక్ష్యంతో..**

ప్రపంచ సుందరి (మిస్ వరల్డ్) అనేది నేడు అత్యంత గుర్తింపు పొందిన హోదాగా నిలుస్తోంది. ఎన్నో ఏళ్లుగా నిర్వహిస్తున్న వేడుకలు ఇవి.120 దేశాలు, భూభాగాలకు చెందిన పోటీదార్లను ఈ ప్రతిష్టాత్మక ప్రపంచ సుందరి వేడుక ఒకే వేదికపైకి తీసుకొస్తుంది. కేవలం గౌరవప్రదమైన టైటిల్, కిరీటం కోసమే కాకుండా.. మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్‌కు చెందిన 'బ్యూటీ విత్ పర్పస్' అనే లక్ష్యం కోసం ఈ వేడుకలో పోటీ పడాలి.వివిధ దేశాలకు ప్రాతినిధ్యం వహించే వారు, మే 4న తెలంగాణకు రానున్నారు. హైదరాబాద్‌లో మే 31న జరిగే ఫైనల్ వేడుకలో, అంతకుముందు మిస్ వరల్డ్ క్రిస్టినా పిస్కోవా తన కిరీటాన్ని ప్రపంచ సుందరిగా గెలిచే వారికి అలంకరించనున్నారు.ఈ వేడుకను గ్రాండ్‌గా నిర్వహించేందుకు సిద్ధమవుతున్న రాష్ట్రం.. 'తెలంగాణ, జరూర్ ఆనా : అందం తన నిజమైన అర్థాన్ని కనుగొనే చోటు' అనే పిలుపుతో ప్రపంచానికి ఆహ్వానం పంపుతోంది.

**తొలి ప్రపంచ సుందరి ఎవరు?**

1951 లో బ్రిటన్‌కు చెందిన ఎరిక్ మెర్లే ఈ పోటీలకు రూపకల్పన చేశారు. అదే ఏడాది జులై 29న మొదటిసారి లండన్‌లో పోటీలు నిర్వహించారు. మొట్టమొదటి ప్రపంచ సుందరిగా స్వీడన్‌కు చెందిన కికి హకన్సన్ నిలిచారు.ఫెమినిస్ట్ గ్రూప్‌ల నుంచి పెద్ద ఎత్తున విమర్శలే కాక, అనేక వివాదాలలో చిక్కుకున్నప్పటికీ..20వ శతాబ్దంలో ప్రపంచ సుందరి పోటీలు బాగా ప్రాచుర్యాన్ని సంపాదించుకున్నాయి. 20వ శతాబ్దం చివరిలో ఈ వేడుకలు ప్రపంచవ్యాప్తంగా విస్తరించాయి.ఇందులో పాల్గొనే వారు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలపై దృష్టి పెట్టేందుకు 'బ్యూటీ విత్ పర్పస్' అనే నినాదాన్ని అప్పుడే ప్రవేశపెట్టారు.ఆధునిక కాలంలో మిస్ వరల్డ్ పోటీలను మహిళల్లో సాధికారత కల్పించేందుకు, వ్యక్తిగత విజయాలను ప్రపంచానికి చాటిచెప్పేందుకు, ఫిజికల్ అప్పియరెన్స్‌తో సామాజిక సహకారానికి దోహదం చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు చెబుతున్నారు.

**భారత ప్రపంచ సుందరీమణులు..**

ఇప్పటివరకు ఆరుగురు భారతీయ యువతులు మిస్ వరల్డ్ కిరీటాన్ని చేజిక్కించుకున్నారు. 1966లో రీటా ఫారియా మొదటిసారిగా ప్రపంచ సుందరిగా నిలిచారు.ఆ తర్వాత చాలా ఏళ్లకు ఐశ్వర్యరాయ్ 1994లో మిస్ వరల్డ్‌గా నిలిచారు. 1997లో డయానా హెడెన్, 1999లో యుక్తాముఖి, 2000 సంవత్సరంలో ప్రియాంక చోప్రా ప్రపంచ సుందరిగా నిలిచారు. 17 ఏళ్ల తర్వాత 2017 మిస్ వరల్డ్ కిరీటాన్ని మళ్లీ భారత్‌కు చెందిన మానుషి చిల్లర్ సొంతం చేసుకున్నారు.

# ప్రాణాలంటే విలువేది?

వెల్లువలా వచ్చిపడుతున్న ప్రయాణికులు, రివాజు తప్పకుండా ఆలస్యంగా వచ్చిపోయే రైళ్లు, ఉన్న గందరగోళాన్ని ఒకింత పెంచే అనౌన్స్‌మెంట్లు, ఏమూలకూ సరిపోని మౌలిక సదుపాయాలు... ఇవన్నీ ఏకమై 45 నిమిషాలపాటు ఏకధాటిగా సృష్టించిన తీవ్ర గందరగోళ స్థితి న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో తొక్కిసలాటకు దారితీసి 18 మంది ప్రాణాలను బలి తీసుకుంది. ఈ మరణాలకు సంతాపం ప్రకటించటం, బాధిత కుటుంబాలకు సానుభూతి వ్యక్తం చేయటం సరే... జరిగిన ఘోర ఉదంతానికి నైతిక బాధ్యత వహించాల్సిందెవరు? ఇలాంటివి పునరావృత్తం కానీయ బోమని చెప్పేదెవరు? మన దేశంలో ఎప్పుడు జనసమ్మర్దం అధికంగా ఉంటుందో, ఏ చర్యలు అవసరమో అధికార యంత్రాంగానికి తెలియక కాదు. అందుకు సంబంధించి ఇప్పటికే బోలెడు చేదు అనుభవాలున్నాయి. కానీ ఎన్ని జరుగుతున్నా గుణపాఠం నేర్వని మనస్తత్వమే ఈ విషాద ఘటనకు దారితీసింది. కుంభమేళా జరుగుతున్న ప్రయాగ్‌రాజ్‌లో తొక్కిసలాట చోటు చేసుకుని 30 మంది ప్రాణాలు బలై పక్షం రోజులు కాలేదు. అదే ప్రయాగ్‌రాజ్‌కు బయల్దేరిన భక్తులకు ఢిల్లీ రైల్వే స్టేషనే ఈసారి మృత్యుఘంటిక మోగించిందంటే నేరం ఎవరిదనుకోవాలి.తొక్కిసలాట జరిగిన అజ్మీరీ గేట్ టెర్మినల్ గురించి ఉత్తరాదిలో పనిచేసే రైల్వే ఉన్నతాధికారులకూ, ప్రత్యేకించి న్యూఢిల్లీ రైల్వే స్టేషన్ అధికారులకూ తెలియంది కాదు. సాధారణ దినాల్లో సైతం ఆ టెర్మినల్ కిక్కిరిసివుంటుంది. ఢిల్లీ మెట్రో రైల్‌ను నేరుగా అనుసంధానం చేసే ప్రాంతమది. పైపెచ్చు వాహనాల పార్కింగ్‌కు అనువైనది. యూపీ మీదుగా వెళ్లాల్సిన రైళ్లు ఆగే అయిదు ప్లాట్ ఫాంలు అజ్మీరీ గేట్ టెర్మినల్ ప్రాంతంలోనే ఉన్నాయి. దానికితోడు ఇప్పుడు కుంభమేళా సంరంభం కొనసాగుతోంది. తగిన ప్రణాళిక రూపొందించుకుని, అదనపు జాగ్రత్తలు తీసుకోవడా నికి ఈ కారణాలు చాలవా? సాయంత్రం 6 నుంచి రాత్రి 8 గంటలలోపు బయల్దేరే రైళ్లను అందు కోవటానికి వచ్చే జనరల్ కంపార్ట్‌మెంట్ ప్రయాణికులకు అక్కడ రోజూ 7,000 టిక్కెట్లు విక్రయి స్తారు. కానీ శనివారం రోజు కేవలం రెండు గంటల వ్యవధిలో అదనంగా మరో 2,600 మందికి టిక్కెట్లు విక్రయించారు. అంటే రిజర్వేషన్‌లేని ప్రయాణికుల సంఖ్య దాదాపు పదివేలు! ఇంత మంది టికెట్ల తనిఖీ అసాధ్యం. కనుక టికెట్ లేకుండా ప్రయాణించేవారు ఇంతకు మూడు నాలుగు రెట్లు అధికంగా ఉంటారని ఒక అంచనా. అందుబాటులో ఉన్న బోగీలెన్నో, జారీ చేయాల్సిన టికెట్లెన్నో కనీస అంచనాకు రాకపోవటం... అవసరమైన పోలీసు బలగాలను సమకూర్చుకోవాలన్న స్పృహ లోపించటం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం. ఘటన జరిగినప్పుడు ఆ ప్రాంతంలో 20 మంది పోలీసులు మాత్రమే ఉన్నారని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. వారు సైతం ఈ తొక్కిస లాట సమయంలో 'బతుకుజీవుడా' అనుకుంటూ పక్కకుపోయారు. పర్యవసానంగా 'రక్షించండి...' అంటూ ఆర్తనాదాలు చేస్తున్నవారి కోసం పోర్టర్లే రంగప్రవేశం చేయాల్సి వచ్చింది. వారే గనుక ఆపద్బాంధవుల్లా రాకపోతే మరింతమంది మృత్యువాత పడేవారు. కుంభమేళా సందర్భంగా డిమాండ్ ఎక్కువుంది గనుక ఉన్న రైళ్లను సమయానికి నడిపుంటే ఇంత జనసమ్మర్దం ఉండేది కాదు. ఎంతో జాప్యం జరిగి ఒకదాని వెనక మరొకటిగా వరసపెట్టి మూడు రైళ్లుండటం వల్ల 14, 15 నంబర్ ప్లాట్‌ఫాంలపై వేలాదిమంది పడిగాపులు పడుతున్నప్పుడే ప్రయాగ్‌రాజ్ వెళ్లే ప్రత్యేక రైలుపై వెలువడిన అనౌన్స్‌మెంట్ తీవ్ర గందరగోళానికి దారితీసి తొక్కిసలాట జరిగిందంటున్నారు. మన దేశం వరకూ చూస్తే తొక్కిసలాటల్లో దాదాపు 80 శాతం మతపరమైన పవిత్ర దినాల్లో, తీర్థయాత్రల్లో ఎక్కువగా జరుగుతున్నట్టు 2013లో ఒక అధ్యయనం తేల్చిచెప్పింది. భారీగా వచ్చి పడే ప్రజానీకాన్ని నియంత్రించటానికి జాతీయ విపత్తు నివారణ ప్రాధికార సంస్థ ఆ ఏడాదే సవివరమైన మార్గదర్శకాలు జారీ చేసింది. ఇప్పుడు సాంకేతికత మరింత విస్తరించి సీసీ కెమెరాలు, డ్రోన్‌ల వంటివి అందుబాటులోకొచ్చాయి. వీటి సాయంతో ఎప్పటికప్పుడు కంప్యూటర్ మానిటర్ లలో పర్యవేక్షిస్తూ అవసరమైన చోటకు బలగాలను తరలించటానికి, చర్యలు

# ఈవీ బ్యాటరీ తయారీలోకి కైనెటిక్




ఆటోమోటివ్ విడిభాగాల రంగంలో ఉన్న కైనెటిక్ గ్రూప్ ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీ తయారీ రంగంలోకి ప్రవేశించింది. మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్‌లో రూ.50 కోట్ల పెట్టుబడితో ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఈ ఫెసిలిటీలో ద్విచక్ర, త్రిచక్ర ఎలక్ట్రిక్ వాహనాల కోసం 60,000 రేంజ్%-%ఎక్స్ బ్రాండ్ బ్యాటరీలను తయారు చేస్తారు. లిథియం-అయాన్ ఫాస్ఫేట్ (ఎల్‌ఎఫ్‌పీ), నికెల్ మాంగనీస్, కోబాల్ట్ (ఎన్‌ఎంసీ) రకం బ్యాటరీలు కూడా ఉత్పత్తి అవుతాయని కంపెనీ తెలిపింది.వాహన తయారీ సంస్థలకు సైతం వీటిని సరఫరా చేయనున్నట్టు కంపెనీ వెల్లడించింది. త్రీవీలర్స్ కోసం ప్రిస్మాటిక్ సెల్స్ అభివృద్ధి చేస్తున్నట్టు కైనెటిక్ గ్రూప్ వివరించింది. కైనెటిక్ గ్రూప్‌నకు చెందిన ప్రధాన సంస్థ అయిన కైనెటిక్ ఇంజనీరింగ్ లిమిటెడ్ ఐదు దశాబ్దాలకు పైగా ఆటోమోటివ్ రంగంలో నిమగ్నమైంది. అహ్మద్‌నగర్ తయారీ కేంద్రంలో కంపెనీ 32 తయారీ షెడ్స్‌లో సుమారు 1,000 మందిని నియమించింది. 400లపైచిలుకు యంత్రాలను ఏర్పాటు చేశారు. రెనో, టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, అశోక్ లేలాండ్ వంటి ప్రధాన ఆటోమోటివ్ తయారీ సంస్థలు కైనెటిక్ గ్రూప్ క్లయింట్లుగా ఉన్నాయి. సాధారణ వాటాదారులకు ఓపెన్ ఆఫర్ తదుపరి బర్మన్ కుటుంబం ప్రమోటర్లుగా అవతరించడంతో రెలిగేర్ ఎంటర్‌ప్రైజెస్ కౌంటర్‌కు భారీ డిమాండ్ ఏర్పడింది. ఓపెన్ ఆఫర్ తదుపరి రెలిగేర్‌లో దేశీ ఎఫ్‌ఎంసీజీ దిగ్గజం డాబర్ ఇండియా ప్రమోటర్ల వాటా 25.16 శాతానికి బలపడింది. అంతకుముందు 21.10 శాతం వాటా కలిగి ఉంది. వెరసి రెలిగేర్‌లో అతిపెద్ద వాటాదారుకావడంతోపాటు ప్రమోటర్‌గా నిలిచింది. రెలిగేర్ యాజమాన్యం, బోర్డుతో కలసి పనిచేస్తామని, వ్యూహాత్మక మార్గదర్శకత్వం వహిస్తామని బర్మన్ గ్రూప్ ప్రతినిధి ఒకరు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# 'భారత్‌తో టెస్లా కార్ల ధరలు ఇలాగే ఉంటాయి!'



ప్రపంచ కుబేరుడు 'ఎలాన్ మస్క్' భారతదేశానికి టెస్లా కార్లను తీసుకురానున్నట్లు గత కొన్ని రోజులుగా చర్చలు జరుగుతూనే ఉన్నాయి. ఇప్పటికే ముంబై, ఢిల్లీ ప్రాంతాల్లో షోరూమ్లను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు, అందులో పనిచేయడానికి కావలసిన నిపుణుల కోసం వెతుకుతున్నట్లు తెలుస్తోంది. అయితే టెస్లా కార్లు దేశీయ విఫణిలో అడుగుపెడితే.. వాటి ధరలు ఎలా ఉంటాయనే వివరాలు ఇక్కడ తెలుసుకుందాం.విదేశీ కంపెనీలపై.. దిగుమతి సుంకాలను విధించడం సర్వసాధారణం. అయితే టెస్లా కంపెనీపై దిగుమతి సుంకాన్ని 20 శాతం తగ్గిస్తే.. కార్ల ధరలు తగ్గుతాయి. ధరలు తగ్గిన తరువాత కూడా.. టెస్లా కారు ప్రారంభ ధర రూ. 35 లక్షల నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉంటుందని గ్లోబల్ క్యాపిటల్ మార్కెట్ కంపెనీ 'సీఎల్ఎస్ఏ' నివేదికలో వెల్లడించింది.ప్రస్తుతం అమెరికాలో టెస్లా చౌకైన కారు.. 'మోడల్ 3' ధర ఫ్యాక్టరీ స్థాయిలో దాదాపు 35,000 డాలర్లు (సుమారు రూ. 30.4 లక్షలు). భారతదేశంలో దిగుమతి సుంకాలను 15-20 శాతానికి తగ్గించడంతో పాటు, రోడ్ ట్యాక్స్ ఇన్సూరెన్స్ వంటి అదనపు ఖర్చులతో, ఆన్-రోడ్ ధర 40,000 డాలర్లు లేదా దాదాపు రూ. 35-40 లక్షలుగా ఉంటుంది.మహీంద్రా, హ్యుందాయ్ ఈ-క్రెటా, మారుతి సుజుకి ఈ-విటారా వంటి దేశీయ ఎలక్ట్రిక్ వెహికల్స్ కంటే.. టెస్లా మోడల్ 3 ధర 20-50 శాతం ఎక్కువ. కాబట్టి టెస్లా అమ్మకాలు ఇండియాలో ఆశాజనకంగా ఉంటాయా? అనేది ఒక ప్రశ్న. అయితే టెస్లా ధరలు భారతీయ ఈవీ మార్కెట్‌ను దెబ్బతీసే అవకాశం ఉందని సీఎల్ఎస్ఏ నివేదిక వెల్లడించింది.టెస్లా కంపెనీ రూ. 25 లక్షల కంటే తక్కువ ధర కలిగిన ఎంట్రీ లెవల్ మోడల్‌ను ఇండియాలో లాంచ్ చేయాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. టెస్లా ప్రవేశం ప్రధాన భారతీయ వాహన తయారీదారులపై గణనీయమైన ప్రభావాన్ని చూపదని నివేదిక సూచిస్తుంది. ఎందుకంటే భారతదేశంలో మొత్తం వ్యాప్తి చైనా, యూరప్ మరియు కంటే తక్కువగా ఉంది.

# ఆ కార్లలో సాఫ్ట్‌వేర్ సమస్య కంపెనీ కీలక నిర్ణయం



కొరియన్ కంపెనీ కియా మోటార్స్.. ఈవీ 6 కార్లకు రీకాల్ ప్రకటించిన తరువాత, జర్మన్ లగ్జరీ కార్ల తయారీ సంస్థ మెర్సిడెస్ బెంజ్ సీ-క్లాస్, ఈ-క్లాస్ కార్లకు రీకాల్ ప్రకటించింది.రీకాల్ ప్రకటించిన కార్ల జాబితాలో.. 2022 ఏప్రిల్ 29 నుంచి 2024 ఆగస్టు 20 మధ్య తయారైన 2,543 యూనిట్ల -క్లాస్ కార్లు 2021 ఆగస్టు 31 నుంచి 2021 అక్టోబర్ 31 మధ్య తయారైన 3 యూనిట్ల సీ-క్లాస్ కార్లు ఉన్నాయి. ఈ కార్లలో ఇంజిన్ కంట్రోల్ యూనిట్ సాఫ్ట్‌వేర్ సమస్యను పరిష్కరించడానికి కంపెనీ ఈ రీకాల్ ప్రకటించింది.ఈసీయూ సాఫ్ట్‌వేర్ సమస్య కారణంగా.. ఎటువంటి హెచ్చరిక లేకుండా కారు ప్రొపల్షన్ కోల్పోయే అవకాశం ఉంది. అప్పుడు ప్రమాదాలు జరుగుతాయి. పెట్రోల్ వేరియంట్లలో మాత్రమే ఈ సమస్య ఉన్నట్లు కంపెనీ ధ్రువీకరించింది. కాబట్టి దీనిని సంస్థ ఉచితంగానే పరిష్కరిస్తుంది.

# స్విగ్గీ 'స్కూట్సీ'లో రూ.1,000 కోట్ల పెట్టుబడి

ప్రముఖ ఫుడ్ డెలివరీ, క్విక్ కామర్స్ దిగ్గజం స్విగ్గీ తన లాజిస్టిక్స్ సామర్థ్యాలను పెంచుకునే ప్రయత్నం చేస్తోంది. ఈ వ్యూహాత్మక చర్యలో భాగంగా కంపెనీ ఆధ్వర్యంలోని అనుబంధ సంస్థ 'స్కూట్సీ రూ.1,000 కోట్లు పెట్టుబడి పెడుతున్నట్లు ప్రకటించింది. ఇప్పటికే ఈ సంస్థలో డిసెంబర్‌లో రూ.1,600 కోట్లు ఇన్వెస్ట్ చేసింది. ఒక్కో స్కూట్సీ షేరు విలువ రూ.7,640గా నిర్ణయించినట్లు కంపెనీ తెలిపింది. ఒకటి లేదా అంతకంటే ఎక్కువ విడతల్లో రైట్స్ ఇష్యూ ద్వారా ఈ మొత్తాన్ని పెట్టుబడిగా పెట్టనున్నారు.స్విగ్గీ క్విక్ కామర్స్ వ్యాపారం ఇన్‌స్టామార్ట్ వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో సంస్థ కార్యకలాపాలకోసం, వర్కింగ్ క్యాపిటల్ అవసరాలకు, ఇతర మూలధన వ్యయాలకు ఈ పెట్టుబడిని ఉపయోగించనున్నట్లు కంపెనీ తెలిపింది. 2018లో స్విగ్గీ కొనుగోలు చేసిన స్కూట్సీ.. రెస్టారెంట్, రుచికరమైన ఆహారం, టాయ్స్, బ్యూటీ, ఎలక్ట్రానిక్స్ సహా మరెన్నో కేటగిరీల్లో ఇంట్రాసిటీ ఆన్‌లైన్ డెలివరీ అందించే ప్లాట్‌ఫామ్. ఇది హోల్‌సేల్ వ్యాపారులు, రిటైలర్‌లకు గోదాము నిర్వహణ, వేర్ హౌస్ ప్రాసెసింగ్, ఆర్డర్ ఫుల్ ఫిల్‌మెంట్, ప్యాకింగ్, షిప్పింగ్ సేవలను కూడా అందిస్తుంది.

## పెరుగుతున్న టర్నోవర్

2024 ఆర్థిక సంవత్సరంలో స్కూట్సీ రూ.5,796 కోట్ల టర్నోవర్‌ను నివేదించింది. ఇది 2023 ఆర్థిక సంవత్సరంలో రూ.3,686 కోట్లుగా, 2022 ఆర్థిక సంవత్సరంలో రూ.1,580 కోట్లుగా ఉంది. అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో సప్లై చెయిన్ సేవల నుంచి స్విగ్గీ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 23 శాతం పెరిగి రూ.1,693 కోట్లకు చేరింది.

క్విక్ కామర్స్‌లో భారీగా పెట్టుబడులువేగంగా అభివృద్ధి చెందుతున్న రంగంలో ఆధిపత్య మార్కెట్ వాటాను పొందడానికి స్విగ్గీ, దాని ప్రత్యర్థి జొమాటో రెండూ తమ క్విక్ కామర్స్ వ్యాపారాల్లో పెట్టుబడులను పెంచుతున్నాయి. స్కూట్సీలో తాజా పెట్టుబడి దాని లాజిస్టిక్స్ మౌలికసదుపాయాలను మెరుగుపరచడానికి, కస్టమర్లకు సమర్థవంతమైన, సకాలంలో డెలివరీలను అందించేందుకు తోడ్పడుతుందని స్విగ్గీ తెలిపింది.

# ఒకటి తగ్గింది.. ఇంకొకటి పెరిగింది



భారతదేశంలోని ప్రధాన నగరాల్లో ఈ రోజు (ఫిబ్రవరి 221) బంగారం ధరల్లో చాలా మార్పులు జరిగాయి. కొన్ని ప్రాంతాల్లో ధరలు పెరిగితే.. మరికొన్ని ప్రాంతాల్లో తగ్గాయి. గోల్డ్ రేటు ఎక్కడ ఎలా ఉందో తెలుసుకోవాలంటే ఈ కథనం చూడాల్సిందే.

హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేటు రూ. 80,450 వద్ద, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 87,770 వద్ద ఉన్నాయి. భాగ్యనగరంలో నేడు 22 క్యారెట్ గోల్డ్ పెరిగింది. 24 క్యారెట్ బంగారం ధర స్వల్పంగా తగ్గింది.

విజయవాడలో బంగారం ధరలు పెరిగాయి. దీంతో ఇక్కడ 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేటు రూ. 80,450 వద్ద, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 8,7770 వద్ద ఉన్నాయి. ఇక్కడ గోల్డ్ రేటు వరుసగా రూ. 200, రూ. 20 పెరిగింది. ముంబైలో కూడా ఇదే ధరలు కొనసాగుతాయి.

చెన్నైలో కూడా పసిడి రేటు కొంత పెరిగింది. ఇక్కడ 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేటు రూ. 80,450 కాగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 490 తగ్గి రూ. 8,7770 వద్దకు చేరింది.

బెంగళూరులో 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 80,450 వద్ద, 24 క్యారెట్ల తులం బంగారం ధర రూ. 8,7770 వద్ద ఉంది.

దేశంలోని ఇతర ప్రధాన నగరాల కంటే ఢిల్లీలో ఈ రోజు గోల్డ్ రేటు ఓ మోస్తరుగా పెరిగింది. 10 గ్రాముల 22 క్యారెట్స్ గోల్డ్ రేటు రూ. 300 పెరిగి రూ. 80,600 వద్ద, 24 క్యారెట్ల బంగారం రూ. 370 పెరిగి రూ. 87,920 వద్ద ఉంది.

**వెండి ధరలు**

బంగారం ధరలు పెరుగుతూ.. తగ్గుతూ ఉన్నప్పటికీ.. వెండి ధర మాత్రం గత కొన్ని రోజులుగా స్థిరంగా ఉండి, నేడు (శనివారం) రూ. 900 తగ్గింది. దీంతో కేజీ సిల్వర్ రేటు రూ. 1,07,000 వద్దకు చేరింది. హైదరాబాద్, విజయవాడ, చెన్నై, బెంగళూరు, ముంబై ప్రాంతాల్లో వెండి ధరలు లక్ష వద్ద ఉన్నప్పటికీ.. ఢిల్లీలో మాత్రం కేజీ వెండి రేటు రూ. 100 పెరిగి.. మళ్ళీ యధాస్థానానికే (రూ.1,00,500) చేరింది.

# రూ.30,000 కోట్ల పెట్టుబడులకు ప్రణాళికలు



కేరళ ఆర్థిక వ్యవస్థకు ప్రోత్సాహంగా అదానీ గ్రూప్ వచ్చే ఐదేళ్లలో రాష్ట్రంలో రూ.30,000 కోట్ల పెట్టుబడులు పెట్టే ప్రణాళికలను ప్రకటించింది. మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, ఆర్థిక వృద్ధిని పెంచడం, అనేక ఉద్యోగ అవకాశాలను సృష్టించడం లక్ష్యంగా ఈ పెట్టుబడులు ఉండబోతున్నట్లు తెలిపింది. 'ఇన్వెస్ట్ కేరళ గ్లోబల్ సమ్మిట్ 2025' సందర్భంగా అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ లిమిటెడ్ (ఏపీఎస్ఈజెడ్) మేనేజింగ్ డైరెక్టర్ కరణ్ అదానీ ఈమేరకు ప్రకటన చేశారు. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఈ సదస్సును ప్రారంభించారు.

**కీలక పెట్టుబడి రంగాలు**

విజింజం పోర్టు అభివృద్ధి: రూ.20,000 కోట్ల పెట్టుబడిలో గణనీయమైన భాగాన్ని విజింజం పోర్టు అభివృద్ధికి మళ్లించనున్నారు. అదానీ గ్రూప్ ఇప్పటికే ఈ ప్రాజెక్టులో రూ.5,000 కోట్లు పెట్టుబడి పెట్టింది. విజింజం పోర్టును దేశంలోనే మొదటి ట్రాన్స్ షిప్‌మెంట్ హబ్‌గా మార్చాలని లక్ష్యంగా పెట్టుకుంది.త్రివేంద్రం అంతర్జాతీయ విమానాశ్రయ విస్తరణ: తిరువనంతపురం అంతర్జాతీయ విమానాశ్రయం సామర్థ్యాన్ని 45 లక్షల ప్రయాణికుల నుంచి 1.2 కోట్లకు పెంచేందుకు అదానీ గ్రూప్ రూ.5,500 కోట్లు పెట్టుబడి పెట్టాలని యోచిస్తోంది. ఇది విమానాశ్రయం మౌలిక సదుపా యాలను మెరుగుపరుస్తుంది.కొచ్చి లాజిస్టిక్స్ అండ్ ఈ-కామర్స్ హబ్: కొచ్చిలో లాజిస్టిక్స్, ఈ-కామర్స్ హబ్‌ను ఏర్పాటు చేసి అదానీ గ్రూప్ ఈ రంగంలో కేరళ స్థానాన్ని మరింత బలోపేతం చేయనుంది. సమర్థవంతమైన సప్లై చెయిన్ మేనేజ్‌మెంట్‌ను ఈ హబ్ సులభతరం చేస్తుంది. రాష్ట్రంలో పెరుగుతున్న ఈ-కామర్స్ పరిశ్రమకు మద్దతు ఇస్తుంది.సిమెంట్ ఉత్పత్తి సామర్థ్యం పెంపు: కొచ్చిలో తన సిమెంట్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచాలని అదానీ గ్రూప్ ఏర్పాట్లు సిద్ధం చేస్తుంది. ఈ పెట్టుబడి నిర్మాణం, మౌలిక సదుపాయాల రంగాలకు తోడ్పడుతుంది. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి దోహదం చేస్తుంది.

**అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం** : కేరళ పురోగతికి అదానీ గ్రూప్ కట్టుబడి ఉందని కరణ్ అదానీ నొక్కిచెప్పారు. కేరళ అభివృద్ధిలో దూసుకుపోతోందన్నారు. ఈ వృద్ధిలో అదానీ గ్రూప్ భాగం కావడం గౌరవంగా భావిస్తున్నామన్నారు. సంస్థ ప్రకటించిన ఈ పెట్టుబడులు వేలాది ఉద్యోగాలను సృష్టిస్తాయని చెప్పారు. స్థానిక వ్యాపారాలను పెంచుతాయని స్పష్టం చేశారు. రాష్ట్ర మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తాయని పేర్కొన్నారు.

# పీఎన్‌బీ వడ్డీరేట్ల తగ్గింపు

## పావు శాతం కోత విధించిన బ్యాంక్

పంజాబ్ నేషనల్ బ్యాంక్(పీఎన్‌బీ) వడ్డీరేట్లను పావుశాతం మేర తగ్గించింది. బ్యాంక్ తీసుకున్న తాజా నిర్ణయంతో గృహ, వాహన, విద్యా, వ్యక్తిగత రుణాలపై ఈఎంఐలు మరింత తగ్గనున్నాయి. రిజర్వు బ్యాంక్ రెపో రేటును పావు శాతం తగ్గించిన నేపథ్యంలో ప్రధాన బ్యాంకులు వరుసగా వడ్డీరేట్లను తగ్గిస్తున్నాయి. ఇప్పటికే ఎస్బీఐ వడ్డీరేట్లను పావు శాతం కోత విధించిన విషయం తెలిసిందే. దీంట్లోభాగంగా పీఎన్‌బీ..గృహ రుణాలపై వడ్డీరేటును 8.15 శాతానికి దించింది. దీంతోపాటు రుణగ్రహీతలకు మరిన్ని ప్రయోజనాలు కల్పించనున్నట్లు ప్రకటించింది. ప్రాసెసింగ్ ఫీజుతోపాటు డాక్యుమెంటేషన్ చార్జీలను సైతం పూర్తిగా ఎత్తివేస్తున్నట్లు బ్యాంక్ పేర్కొంది. ఈ అవకాశం మార్చి 31 లోపు తీసుకునే రుణాలకు వర్తించనున్నదని తెలిపింది. అలాగే సాంప్రదాయక గృహ రుణాల స్కీం కింద 8.15 శాతం వడ్డీకే రుణాలు అందిస్తున్నది.ఈ స్కీం కింద లక్ష రూపాయల రుణానికి ఈఎంఐ రూ.744గా నిర్ణయించింది. దీంతోపాటు నూతన, సెకండ్ హ్యాండ్ కార్లపై 8.50 శాతం వడ్డీకి రుణాలు అందిస్తున్నది. లక్ష రూపాయల రుణంపై రూ.1,240 ఈఎంఐ చెల్లించాల్సివుంటుంది. వాహన కొనుగోళ్లు పెంచాలనే ఉద్దేశంతో ఈ రుణాలపై 0.05 శాతం రాయితీ కల్పించింది. 120 నెలల్లో తిరిగి చెల్లింపులు జరిగే విధంగా ఎక్స్-షోరూం ధరపై 100 శాతం రుణాన్ని అందించనున్నట్లు ప్రకటించింది. అలాగే 7.85 శాతానికి విద్యా రుణాలు ఇవ్వనున్నది. డిజిటల్ ప్రాసెసింగ్‌తో కస్టమర్ రూ.20 లక్షల వరకు రుణాన్ని తీసుకునే అవకాశాన్ని కూడా కల్పించింది బ్యాంక్. రుణం కోసం బ్యాంక్ శాఖకు లేదా పేపర్‌వర్క్ లేకుండా పూర్తిచేయనున్నది. దీనిపై వడ్డీరేటును 11.25 శాతానికి దించింది. తగ్గించిన వడ్డీరేట్లు ఈ నెల 10 నుంచే అమలులోకి వచ్చాయని పేర్కొంది.

# ఐపీవోకి ఫోన్‌పే!




ఐపీవో సన్నాహాల్లో భాగంగా ఫోన్‌పే 2022 డిసెంబర్‌లోనే తన హోల్డింగ్ కంపెనీని సింగపూర్ నుంచి భారత్‌కు తరలించింది. ఇందుకోసం రూ.8 వేల కోట్లు పన్ను రూపంలో చెల్లించింది. ప్రస్తుతం డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో 48 శాతం వాటాతో ఫోన్‌పే అగ్రస్థానంలో ఉన్నది. గూగుల్‌పే 37 శాతం వాటాతో రెండో స్థానంలో కొనసాగుతన్నది. ఫోన్‌పే కూడా స్టాక్ మార్కెట్లో లిస్ట్‌కావడానికి సిద్ధమవుతున్నది. ప్రస్తుతం కంపెనీ విలువ 12 బిలియన్ డాలర్లు. దేశీయ మార్కెట్లో సుస్థిరమైన స్థానం సంపాదించుకున్న ఈ విదేశీ సంస్థ వెనుకుండి సేవలు అందిస్తున్న ఫోన్‌పే.. దేశీయ మార్కెట్లోకి అడుగుపెట్టి పదేండ్లు పూర్తైన సందర్భంగా ఎక్స్ఛేంజ్‌ల్లో అడుగుపెట్టడానికి ప్రయత్నాలను ముమ్మరం చేసింది.ఐపీవో సన్నాహాల్లో భాగంగా ఫోన్‌పే 2022 డిసెంబర్‌లోనే తన హోల్డింగ్ కంపెనీని సింగపూర్ నుంచి భారత్‌కు తరలించింది. ఇందుకోసం రూ.8 వేల కోట్లు పన్ను రూపంలో చెల్లించింది. ప్రస్తుతం డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో 48 శాతం వాటాతో ఫోన్‌పే అగ్రస్థానంలో ఉన్నది. గూగుల్‌పే 37 శాతం వాటాతో రెండో స్థానంలో కొనసాగుతన్నది.